


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 14 జూలై 2025 పేజీలు 12


## తెలంగాణా సంస్కృతికి ప్రతీకగా బోనాలు



### పద్మారావు గౌడ్

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : విశిష్టమైన తెలంగాణా సంస్కృతికి బోనాలు వేడుకలు ప్రతీకలుగా నిలుస్తాయని, ఆషాడ మాసంలో నిర్వహించే బోనాలు పండుగ నిర్వహణలో శాస్త్రీయత కూడా ఉందని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. మోండా మార్కెట్ లోని టకార బస్తీ లో ఆదివారం బోనాలు వేడుకల్లో పద్మారావు గౌడ్ తన కుటుంబ సభ్యులతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో నిలిచేందుకు వివిధ సంప్రదాయాలను గౌరవించాల్సి ఉందని తెలిపారు. తమ ప్రభుత్వ హయంలోనే బోనాలు వేడుకలకు ప్రాముఖ్యత పెరిగిందని ఆయన తెలిపారు. పద్మారావు గౌడ్ తో పాటు ఆయన కుమారులు తీగుల్ల కిషోర్ కుమార్ గౌడ్, కిరణ్ కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్ లు తదితరులు పాల్గొన్నారు. మోండా మార్కెట్ లో పద్మారావు కుటుంబ సభ్యులకు చెందిన ఆలయంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, చామకూర మల్లారెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, శాసనసభ్యులు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, ఎం.ఎల్.సీ. డాక్టర్ దాసోజు శ్రవణ్ కార్పొరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, కంది శైలజ, రాసురి సునీత తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం తో పాటు వివిధ నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖలో అభిమానులు, బీ.ఆర్.ఎస్. శ్రేణులు ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ తన నివాసంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ప్రజలందరూ ఆనందంగా బోనాలు వేడుకలు జరుపుకోవాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా ఆకాంక్షించి, శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి
## పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : లష్కర్ బోనాల ఉత్సవాల సందర్భంగా ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, ముఖ్యమంత్రి అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తర్వాత అమ్మ వారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరిపై అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఈ ప్రత్యేక పూజల సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్ రావు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు దానం నాగేందర్, శ్రీగణేశ్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో పాటు దక్కన్ మానవ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం డిగ్నిటీ కాలనీలో సమస్యలు పరిష్కరిస్తా
### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్:డబుల్ బెడ్ రూం డిగ్నిటీ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ -1 బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు బైరి నవీన్ గౌడ్ తన స్వంత డబ్బుతో శ్రీరాంనగర్ డబుల్ బెడ్ రూమ్ డిగ్నిటీ కాలనీలో ఏర్పాటు చేసిన మంజీరా నీటి సదుపాయాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. నీటి కనెక్షన్ ఏర్పాటు చేయించిన నవీన్ గౌడ్ ను, ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినం దించారు. ఇలాంటి సేవా కార్య క్రమాలు మున్ముందు కూడా కొన సాగించాలని ఆయన సూచించారు. తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్ని తప్పకుండా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు
## ఇబ్బందులు లేకుండా చూడాలి
### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ఆషాడమాసంలో నెల రోజులపాటు జరుపుకునే బోనాల ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచించారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్

మిగతా 2లో

### వేలాది మంది అభిమానులు-ఆత్మీయుల మధ్య ముగిసిన సంఘ సేవకుడు

# ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ అంత్యక్రియల శవయాత్ర

**అడుగడుగున శవ యాత్రమీద వేదికలవద్దనుంచి పూలవర్షం కురిపించి నివాళులు అర్పించిన పలు బస్తీవాసులు.....**

**భారీగా తరలివచ్చిన అభిమానులు-ఆత్మీయులు-వివిధ పార్టీల నేతలు-బస్తీ-కుల సంఘాల ప్రతినిధులు**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘసేవకుడు,శ్రీమహంకాళి దేవాలయ కమిటీ చైర్మన్, శ్రీవిశ్వాంజనే య భక్త సమాజం టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ ఆపద్బంధువు ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ (65) అంత్య క్రియలు ఆదివారం పురానాపూల్‌లోని హిందూ శ్మశాన వాటికలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ అంత్యక్రియలకు వివిధ ప్రాంతాలనుంచి వేలాది మంది అభిమానులు, ఆత్మీయులు,బంధు, మిత్రులు,వివిధ కుల,బస్తీల ప్రతినిధులు,సంఘ సేవకులు,ధార్మిక,అధ్యాత్మిక ప్రతినిధులు,వివిధ పార్టీల నేతలు,స్థానిక ప్రజా ప్రతినిధులు,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,పార్టీ నేతలు తరలివచ్చి, ఆయన మృతదేహానికి చివరిసారిగా కన్నీటి దుఃఖంతో వీడ్కోలు పలికారు. జగత్‌సింగ్ పహిల్వాన్ పార్థివ దేహన్ని ప్రత్యేకంగా ఆలంకరించిన ఓపెన్ జీప్‌లో ఆయన మృదే దేహన్ని ఉంచి, విభిన్న పూలతో వాహనాన్ని అందంగా తీర్చిదిద్దారు. జగత్‌సింగ్ పార్థివ దేహం అంత్యక్రియల శవయాత్ర ఓపెన్ టాప్ జీప్ కార్వాన్ చౌరస్తాలోని ఆయన స్వగృహంనుంచి వేలాది మందితో శవ యాత్ర బయలుదేరి, అక్కడినుంచి టప్పాచబుత్ర, ముస్తయిద్‌పురా,పురానాపూల్ చౌరస్తానుంచి పురానాపూల్‌లోని హిందూ శ్మశాన వాటికవద్దకు చేరుకుంది. అక్కడ జగత్‌సింగ్ పహిల్వాన్ మృతదేహానికి ఆయన కుమారుడు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లన్ని అభిమానులతో నిండిపోవడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది.

## ఉజ్జయినీ శ్రీమహంకాళి అమ్మవారిని దర్శించుకున్న నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సికింద్రాబాద్‌లోని చారిత్రాత్మకమైన ఉజ్జయినీ శ్రీమహంకాళి అమ్మవారి బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా ఇతర పోలీసు ఉన్నతాధికారులతోకల్సి ప్రత్యేకంగా అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆయన చెప్పారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని,,చైన్ స్నాచర్లు,పిక్ పాకెటర్లు,ఈవ్ టీజర్లను అదుపులో ఉంచేందుకు ప్రత్యేకంగా సి.సి.టివి కెమెరాలు, క్రైమ్ బృందాలు షీ టీమ్ బృందాలతో పటిష్ట నిఘాను ఉంచినట్లుట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డేవిస్ జోయల్,నార్త్ జోన్ డి.సి.పి.లు ఎస్. రష్మీ పెరుమల్,స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి.కె. అపూర్వరావు,శ్వేత,ట్రాఫిక్ డి.సి.పి.రాహుల్ హెగ్డే,శిల్పవల్లి,బి. బాలస్వామి,ఎస్.చైతన్యకుమార్,టాస్క్‌ఫోర్స్ డి.సి.పి.వై.వి.ఎస్.సుధీంద్రతోపాటు పలువురు ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు,పోలీసులు,అదనపు పోలీసు బంగాల సిబ్బంది,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**మొదటి పేజి తరువాయి :**మున్సిపాలిటీ శంభీపూర్ గ్రామంలో ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన జాతరలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, భౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శాంభీపూర్ క్రిష్ణ, బుచ్చి రెడ్డి, మహేందర్ యాదవ్,125 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మరియు సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజాపూర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### గౌరవాధ్యక్షులుగా వంకుడావత్ శ్రీనివాస్‌నాయక్, అధ్యక్షులుగా కేతావత్ రాజ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఇంజాపూర్ పరిధిలోని ఇంజాపూర్ బంజార వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గము సిడబ్ల్యుసి కమిటి సంఘ పెద్దల ఆధ్వర్యంలో జేత్య నాయక్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా వంకుడావత్ శ్రీనివాస్ నాయక్, అధ్యక్షులుగా కేతావత్ రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఇస్లావత్ బిక్యనాయక్, రమావత్ భాష నాయక్, నేనావత్ సూర్యనాయక్, జనరల్ సెక్రటరీగా కేతావత్ శ్యామ్ నాయక్, ట్రెజరర్‌గా ధనవత్ స్వామి నాయక్, సహాయ కార్యదర్శిగా నేనావత్ భాస్కర్‌నాయక్, హరిచంద్రుడు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా లాల్సింగ్ నాయక్, హేమ్‌లాల్ నాయక్, ముఖ్య సలహాదారులుగా జైపాల్ నాయక్, మంగళ నాయక్, వెంకటేశ్వర్లు, వెల్ఫేర్ మేనేజింగ్ అడ్వైజరీ గోపాల్ నాయక్, లీగల్ అడ్వైజరీ బాబులాల్ నాయక్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా చందర్ నాయక్, మంగులాల్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ సంఘం బంజార వెల్ఫేర్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సంఘ సభ్యుల పరిష్కారం దిశగా పని చేస్తానని తెలిపారు. అదే విధంగా శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ ఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్ అనే నినాదంతో మహనీయుడి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని బంజార సహోదరుల అభ్యున్నతికి పాటుపడతానని పేర్కొన్నారు. అధ్యక్షులు రాజ్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు అందరి సహకారంతో కమిటి సభ్యులను కలుపుకొని వెల్ఫేర్ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

అనంతరం సంఘ సభ్యులు ప్రమాన స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నూతన కార్యవర్గానికి సభ్యులందరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మాజీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్‌నాయక్; మంగళ నాయక్, మాజీ వార్డు మెంబర్ రమేష్ నాయక్, జైపాల్ నాయక్, బద్యనాయక్, రమలింగం నాయక్, రమేష్ నాయక్, బాలాజీనాయక్, ఛత్రు నాయక్, కోట్య నాయక్, జైల్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ ఆశయాల ఆదర్శంగా ముందుకు సాగుతా

**బంజార సమాజం అభివృద్ధికి కృషి చేస్తా**

**ఇంజాపూర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఇంజపూర్ మున్సిపాలిటీ పరిధిలోని బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా నేనావత్ సూర్య నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా అసోసియేషన్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా సూర్యనాయక్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన 25 కాలనీల వాసులకు, సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతు బంజార వె ల్ఫేర్ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని, సంఘ సభ్యులకు నిరంతరం అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు. శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ మహనీయుడి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని బంజార సహోదరుల సమాజ అభివృద్ధి కోసం పాటు పడతానని తెలిపారు.

## స్వరఝురి మెగా ఈవెంట్ : డా.భువన రాధ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'స్వరఝురి' భువన భాస్కర సంగీత సాహిత్యసేవాసమితి వ్యవస్థాపకులు,ఛైర్మెన్ డా.భువన రాధ నిర్వహించిన 85వ ఈవెంట్ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా తొలిసారి అవార్డులను ప్రదానం చేసారు.ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్,ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ తోపాటు విష్ణు చంద్ర స్టీల్,సిమెంట్స్ నిర్వాహకులు సహకరించారు.వీరికి డా.భువనరాధ కృతజ్ఞతలు తెలిపారు. సురేశ్‌కుమార్,నాగశివరాం,టీవీఎస్‌రావు,కుటుంబరావులు అతిథులుగా హాజరయ్యారు.సుమారు 30మందికి పైగా గాయనీ గాయకులు పాటలను ఆలపించారు. సంస్థ వీరిని ఘనంగా సత్కరించింది.

## ఘనంగా దుర్గమ్మ బోనాల జాతర వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ గ్రామంలో, శ్రీశ్రీశ్రీ మహాగణపతి సప్త మాతృక సహిత దుర్గామాత ఆలయ కమిటీ వారు ఆదివారం దుర్గమ్మ బోనాల జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జాతరకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిని చల్లగా చూడాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, కుత్బుల్లాపూర్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు చినంగి వెంకటేశం ముదిరాజు, ఆలయ కమిటీ సభ్యులు దుండిగల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్డినెన్స్‌తో రిజర్వేషన్ల కల్పనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆర్డినెన్స్ తో 42 శాతం రిజర్వేషన్ల కల్పనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కేంద్రం ఆమోదిస్తేనే బీసీలకు చట్టబద్ధ రిజర్వేషన్లు సాధ్యం అవుతాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం వివిధ బీసీ సంఘాల నేతలతో బీసీ కులాల జేఏసీ కన్వీనర్ కోల జనార్దన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎర్ర సత్యనారాయణ ఆయన మాట్లాడారు. తమిళనాడు మాదిరిగానే పెంచిన రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్డినెన్స్తో రిజర్వేషన్లు సాధ్యం కాదని న్యాయ కోవిదులు చెబుతున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా జీవోలు, ఆర్డినెన్స్తో రిజర్వేషన్లు కల్పించిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. రాష్ట్రపతి వద్ద రిజర్వేషన్ల పెంపు బిల్లు ఉండగా, గవర్నర్ ఆర్డినెన్స్ ఎలా ఇస్తాడని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బిజెపి ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం వచ్చిన, ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి బీసీల రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని, అధికారంలోకొచ్చిన 100 రోజుల్లో రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆవేదన చెందారు. 18 నెలలు గడిచిన రిజర్వేషన్లపై స్పష్టత లేదని, హైకోర్టు మొట్టికాయలతోనే వారిలో చలనం వచ్చిందని అన్నారు. బీసీలను మభ్యపెడితే సహించమని హెచ్చరించారు. ఆర్డినెన్స్ నిర్ణయం బీసీలను వహించడమే అవుతుందని పేర్కొన్నారు. కనుక వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కార్యాచరణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్ యాదవ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్య గౌడ్, గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పైలి వెంకన్న గౌడ్, బోయ సంఘం అధ్యక్షుడు బోయ గోపి, ఓయూ విద్యార్థి జేఏసీ నాయకులు నాగేశ్వరరావు, కంచర్ల బద్రి, దక్షిణ రాజకీయ సమాఖ్య అధ్యక్షుడు ఎండి రషీద్, హైకోర్టు అడ్వకేట్ జేఏసీ నేత సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేయాలి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా కాలనీలలో ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టిం చి, పూజలు చేయాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. మౌలాలి డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ కాల నీలో 'గణ అసోసియేషన్' కమిటీ ఆధ్వర్యం లో ప్రతి సంవత్సరం మాదరిగానే ఏర్పాటు చేసే భారీ మట్టి వినాయకుడి విగ్రహా నిర్మా ణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు. అనంత రం కార్పొరేటర్ మాట్లాడుతూ..వినాయక చవితి పండుగ సందర్భంగా 'గణ అసోసియే షన్' ఆధ్వర్యంలో ప్రతి యేటా గణేష్ నవరా త్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారని తెలిపారు. వినాయకుడి మట్టి విగ్రహాన్ని కాలనీలోనే తయారు చేసి, ఇక్కడే ప్రతిష్ఠించి గణనాధుడికి భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమా లు నిర్వహిస్తుండటం మనందరికీ తెలిసిందే నన్నారు. ఇదే స్పూర్తితో ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేయాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యాద వ్ పిలుపు నిచ్చారఈ భూమి పూజ కార్యక్ర మంలో గణకమిటీ మెంబర్స్ శ్రవణ్ కుమార్, గడప నవీన్, కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బీసీల రిజర్వేషన్‌పై సంబరాలు

**జూబ్లీహిల్స్ కంటెస్ట్ ఎం.ఎల్.ఏ జి.మురళి గౌడ్ ఆధ్వర్యం లో వేడుక**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడంపై జూబ్లీహిల్స్ కంటెస్ట్ ఎం.ఎల్.ఏ జి.మురళి గౌడ్ ఆధ్వర్యం లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృష్ణానగర్‌లో భారీ బాణాసంచా కాల్చుతూ, స్థానికులు అట్టహాసంగా సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మంచి పదవులు రావాలనే ఆశయంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని మద్దతుగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే జీఓ, ఆర్డినెన్స్ రెడీ, నోటిఫికేషన్ విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మురళి గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ వర్గాలకు అన్యాయం జరిగిన సమయంలో, ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న చురుకైన నిర్ణయాన్ని ప్రజలు హర్షిస్తున్నారు. రేపు మరో డివిజన్‌లో ఇదే తరహా వినూత్న కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన మరిన్ని సంవత్సరాలు కొనసాగాలని, బీసీలు ఆయనను "ఆరాధ్య దైవం"గా చూస్తున్నారని మురళి గౌడ్ అన్నారు. తెలుగు ప్రజలంతా ప్రశంసలు వ్యక్తం చేస్తూ, సీఎం కి కోటి కోటి నమస్కారాలు తెలిపారు.

# మౌలాలి దర్గాకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలి



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: చారిత్రాత్మక మౌలాలి దర్గాకు ఉచిత విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని దర్గా కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు ఆదివా రం వారు, మౌలాలికి చెందిన బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అదే విధం గా అదనంగా బోర్ వెల్ వేయించాలని కోరా రు. గీతానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక లు బైలా ప్రకారం నిర్వహించుకునేందుకు తమకు సహకరించాలని ఆ కాలనీ వాసులు కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే రాజశేఖ ర్ రెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకా రులు, సీనియర్ నాయకులు మోనార్ భాగ్యా నందరావు, ఎండి ఉస్మాన్, అమీనుద్దీన్, హబీబుద్దీన్, వంశీముదిరాజ్, హబేద్, నవాబ్, పవన్ కుమార్,నవాబ్ తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ కుటుంబ గొడవలను తెలంగాణపై రుద్దొద్దు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కెసిఆర్ కుటుంబ గొడవలను తెలంగాణపై రుద్దొద్దని, ఆయన కుటుంబ సభ్యులు మీడియా సంస్థలపై చేస్తున్న దాడులు కేసీఆర్ ఆడిస్తున్న డ్రామా అని కేంద్ర మాజీ ఎంపీ, అఖిల భారత బంజారా సేవ సంఘ్ సలహాదారుడు రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం హైదరగూడ, ఎన్ఎస్ఎస్ భవనంలో బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ జగన్నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగయ్య, ఎస్సీ దళిత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గురుమూర్తిలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ అండ్ కో సభ్యుల గర్వం ఇంకా తగ్గలేదని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం పదేళ్ల తెలంగాణను దోచుకుందని అన్నారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కెసిఆర్ నోరు తెరిచి తనపై వస్తున్న ఆరోపణలపై అధికారులకు సహకరించాలని అన్నారు. కాళేశ్వరం కెసిఆర్ కుటుంబానికి ఏటీఎంలా తయారైందని కాగ్ చెప్పిన విషయాన్ని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను అభినందిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణను సహించలేక, కెసిఆర్ కొత్త డ్రామాలకు తరలిపాడని ఆందోళన వ్యక్తం చేశారు. మీడియాపై కేసీఆర్ కుటుంబ సభ్యులు చేస్తున్న దాడులను ఖండిస్తున్నానని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో బీసీల ఆత్మ గౌరవం కాంగ్రెస్ పాలనలో రెట్టింపు అయిందని అన్నారు.

# సమగ్ర సంపూర్ణ కళ నాటకం

**తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ**





రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 13 : సమగ్ర సంపూర్ణ కళ నాటకమని తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. సురభి ఆర్. పద్మజ వర్మ 60 వసంతాల నటనా మహోత్సవ సందర్భంగా సన్మాన సభ తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వేంకటేశ్వర సురభి థియేటర్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మామిడి కృష్ణ పాల్గొని పద్మజ వర్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సురభి నాటక సమాజం దశబ్ద కాలంగా తెలుగు జాతికి నాటకాలను అందిస్తున్నారని తెలిపారు. ఎన్ని బాధలు వచ్చిన వారసత్వ సంపదను రాబోవు తరానికి అందించాలని ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. పద్మజ వర్మ 60 ఏండ్లలో 8 వేల నాటకాలకు పైగా నటించగా అందులో 3 వేలకు పైగా శ్రీకృష్ణుని పాత్రలో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారని కొనియాడారు.పద్మజ వర్మ ఒక నటిగా, గాయనిగా, నర్తకిగా, దర్శకురాలుగా నాటకరంగంలో తనదైన శైలిలో విశేష సేవలందిస్తున్నారని కీర్తించారు.

## కోట శ్రీనివాసరావుకి బండారు దత్తాత్రేయ నివాళి





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాజీ ఎమ్మెల్యే సినీ రంగంలో విశిష్టమైన స్థానం ఏర్పరుచుకున్న కోట శ్రీనివాసరావు నివాసానికి ఆదివారం వెళ్లి ఆయనకు పుష్పాంజలులు అర్పించారు. అనంతరం కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను సాంత్వనపరిచిన గవర్నర్ దత్తాత్రేయ, ఆయన మరణం ఒక పార్లమెంట్ మరియు సినీ రంగానికి తీరని లోటుగా అభివర్ణించారు. కోట గారి జీవితం అనేక పాత్రల ద్వారా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిందని పేర్కొన్నారు.

# శాలివాహన సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ, బిసి కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వండి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు బిసి కులాల ఫెడరేషన్ కులాల ప్రతినిధుల వినతి

### వినతి పత్రం అందజేసిన డా. వీరబోగ వసంత రాయలు ప్రజాపతి వినతి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆర్థిక, రాజకీయ, సామాజికంగా అత్యంత వెనుక బడిన శాలివాహన సామాజిక వర్గానికి ఈ నాటికి చట్ట సభల్లో ప్రాతినిద్యం దక్కలేదని ఈ ప్రజా ప్రభుత్వంలోనైనా శాలివాహన సామాజిక వర్గానికి సరైన న్యాయం చేయాలని బిసి ఫెడరేషన్ కులాల ప్రతినిదులు కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ముందుగా రాష్ట్రంలోని బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి క్యాబినెట్ ఆమోదం తెలుపడం పట్ల వారు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బిసి కులాల ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వీరబోగ వసంత రాయలు ప్రజా పతి మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీకి, క్యాబినెట్ కు పార్టీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 77 సంవత్సరాలలో ఇప్పటి వరకు చట్ల సభల్లోకి కుమ్మరి వారికి ఎలాంటి అవకాశాలు ఇవ్వలేదని, అందుకోసం ఈ నాటి ప్రజా ప్రభుత్వంలోనైనా మాకు ఒక ఎమ్మెల్సీ, లేదా కుమ్మరి బిసి కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని ఆయన మహేష్‌కుమార్‌గౌడ్‌ను కోరారు. తమ వినతి ని స్వీకరించిన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ సానుకూలంగా స్పందించారని, కుమ్మరి సామాజిక వర్గానికి న్యాయం జరిగే విధంగాచూస్తానని హామీ ఇచ్చినట్లు డా. వీర బోగ వసంత రాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి యుగేందర్, రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్, సలహాదారులు శ్రీనాథ్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల సంబురాలు

## పత్యేక పూజలుచేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 13 (ప్రజాగొంటుక ) : ఆషాఢ మాసం అమ్మవారి బోనాల సంబురాలు అంబరాన్నంటాయి. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణం, బోనాల ఉత్సవంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. అనంతరం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మెయిన్ రోడ్డు వద్ద గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వెదజిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. బోనాల పండుగను ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, మాజీ



కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, డాకయ్య గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, కే ఎన్ రాములు, శ్రీకాంత్ దేవులపల్లి, తంబి, సైదులు యాదవ్, మహేందర్, దినేష్, ప్రభాకర్, సురేష్, సలీం, సాయి, ఆదర్శ్ నగర్ ఎల్లమ్మ టెంపుల్ కమిటీ మెంబర్స్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా బోనాలను పకడ్బందీగా నిర్వహించాలి : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



దుండిగల్ మేజర్ న్యూస్ : భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆషాఢ మాసం బోనాలను పకడ్బందీగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అధికారులకు, ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీలో శ్రీశ్రీ దుర్గమ్మ దేవి బోనాల పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హారతి సమర్పించారు. అనంతరం కండ్లకోయ సాయి గీత ఆశ్రమం పిఠాధిపతి శ్రీశ్రీ సాయికుమార్ బాబా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దుండిగల్ దుర్గమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆదిశక్తి అమ్మవారు శ్రీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు దుండిగల్ ప్రజలపైన అలాగే రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు చాలా ప్రత్యేకత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిఎచ్. వేంకటేశం, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, లింగం గౌడ్, ఆకుల ప్రేమ్ కుమార్, ఉదయ్, విశ్వనాథ్ గౌడ్, జక్కుల మల్లేశ్, అమరం ముత్యం రెడ్డి, కొత్తపేట శ్రీను, నవీన్, నర్సింగ రావు, బాల్ రెడ్డి, లక్ష్మణ్, సదానంద్, కోటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

### ఉస్మాన్‌గంజ్‌లోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకురాలు శాంతిదేవి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉస్మాన్‌గంజ్‌లోగల శ్రీ కనకదుర్గా దేవాలయంలో అమ్మవారి బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఆలయానికి గోషామహల్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకురాలు శాంతిదేవి విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వినయ్ కిశోర్ ప్రత్యేకంగా శాంతిదేవికి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# అలరించిన కర్ణాటక గాత్ర కచేరి




కూకట్ పల్లి మేజర్ న్యూస్, కామాక్షి బ్రాహ్మణ సంఘం నిజాంపేట ఆధ్వర్యంలో వార్షిక విస్తృత స్థాయి సమావేశం నిజాంపేట రోడ్డులోని అభయాంజనేయ దేవాలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు.ఈ సందర్భంగా కామాక్షి విద్యా పథకం 2025 సంవత్సరానికి గాను ఉపకార వేతనాల దరఖాస్తుల పరిశీలన,ఆర్థిక వనరుల పంపిణీ సహా పలు అంశాలపై చర్చించారు. అనంతరం అమెరికాకు చెందిన ప్రముఖ బాల కర్నాటక సంగీత నిపుణుడు అమోఘ సంకల్ప గాత్ర కచేరి నిర్వహించగా ఆయన సోదరుడు, అమెరికాకు చెందిన మయూక్ కార్తికేయ మృదంగ సహకారం, ఓరుగంటి రాజగోపాల్ వయోలిన్ సహకారం అందించారు. వారు నిర్వహించిన కర్ణాటక గాత్ర కచేరి ఆహుతులను ఆద్యంతం ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో జి ఆర్ కె మూర్తి, పార్వతి నరసింహారావు, సుధాకర్, వివేక్, శ్రీనివాస్, కరుణాకర్, రామారావు, భువనేశ్వరి కళ్యాణి, దుర్గ భవాని,కుమారి,ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణ లైఫ్ క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజవర్గంలోని 129 డివిజన్ లో షాపూర్ నగర్ లో కృష్ణ లైఫ్ క్యూర్ హాస్పిటల్ డాక్టర్ బట్ట రాకేష్ కుమార్ యాదవ్, డాక్టర్ బట్ట నవీన ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బట్ట రాకేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని అన్నారు. ఈ శిబిరంలో వైద్య సేవలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బట్ట బాలకృష్ణ, ప్రతాప్ యాదవ్, వివిధ ఫార్మా కంపెనీల నుంచి వచ్చి సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బోనాల వేడుకలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకి ఆహ్వానం



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిశారు. ఈ సందర్బంగా ఆలే కమిటీ సభ్యులు మాట్లాడుతూ 130 డివిజన్ సుభాష్ నగర్ లో ఈనెల 20వ తేదీన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి బోనాల వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేయాలని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, 125 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ నాగప్రసాద్, జనరల్ సెక్రటరీ బాలస్వామి, ట్రెజరర్ శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# గైడ్ లైన్స్‌ను విస్మరించి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆంక్షలు విధించడం దుర్మార్గం

▶▶ కొత్త ఆటో పర్మిట్ల కోసం తీవ్ర ఇబ్బందులు ఆటో డ్రైవర్లు ▶▶ తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ కన్వినర్ బి. వెంకటేశం ఆగ్రహం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ఆటోల కోసం విడుదల చేసిన గైడ్లైన్స్ కు విరుద్ధంగా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సురేంద్రమోహన్ ఆంక్షలు విధించడం దుర్మార్గమని తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ జేఏసీ కన్వీనర్ ది వెంకటేశం ఆగ్రహం వ్యక్తం చేశారు.
నిరుద్యోగం రూపుమాపాలన్న సద్దుదేశంతో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓఆర్ఆర్ లోపల 60 వేల కొత్త ఆటో పర్మిట్లు జారీకి దశాబ్ద కాలం తర్వాత గైడ్ లైన్స్ తో జిఓ జారీ చేసిన, కమీషనర్ నిర్వాహకంతో కొత్త ఆటో పర్మిట్ లకోసం ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నిర్వహించిన విలేఖరుల సమావేశంలో జేఏసీ నేతలు ఎంఏ. సలీం (యూటిఏడిడబ్ల్యూఏ), వి. ప్రవీణ్ (టియుసిఐ), ఎస్. రామకిషన్ (బి.ఆర్.టి.యు), పి. యాదగిరి (టి.ఎన్.టి.యు.సి) లాతోకలసి బి. వెంకటేశం మాట్లాడారు. ట్రాన్స్పోర్ట్ కమీషనర్ చర్యలతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని అసహనం వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా కొత్త ఆటోలు కొనుగోలు చేయవచ్చునని ప్రభుత్వ జిఓ లో ఉంటె, ట్రాన్స్పోర్ట్ కమీషనర్ చెప్పిన ఫలానా డీలర్ వద్దే కొనుగోలు చేయాలనీ హుకుం జారీచేయడం, ప్రభుత్వ గైడ్ లైన్స్ కు విరుద్ధంగా ఉన్నట్టుగా కనిపిస్తుందని అయన ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన అలాగే డిఎల్ఎఫ్ ఆటో లైసెన్సు ఇప్పుడు చెల్లవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన లైసెన్సు లే చెల్లుతాయని చెప్పడం విడ్డురంగా ఉందని అన్నారు. రోజు కు 100 ఆటోలు లాగిన్ అని మెలిక పెట్టడం ఏమిటని అయన ప్రశ్నించారు. లాగిన్ మరియు అప్రూవల్ అయిన తరువాతకూడా ఆటో లు డెలివరీ చేయడం లేదని తెలిపారు. 3 వీలర్ మరియు 4 వీలర్ లైసెన్సు కలిగిన వారందరు ఆటో కొనుగోలుకు అర్హులని ప్రభుత్వ గైడ్ లైన్స్ లో ప్రకటించినా, 3 వీలర్ లైసెన్సు కలిగిన వారే అర్హులు అని చెప్పడం ఏమిటని అయన ప్రశ్నించారు. ట్రాన్స్పోర్ట్ కమీషనర్ పెట్టిన ఆంక్షలు అన్ని తొలగించి. ప్రభుత్వ జిఓ గైడ్ లైన్స్ ప్రకారం 3 వీలర్ తోపాటు 4 వీలర్ లైసెన్సు కలిగిన వారికీ ఆటో పర్మిట్లు ఇవ్వాలని, రాష్ట్రంలో ఆటోలు ఎక్కడైనా కొనుగోలు చేయడానికి, ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన అలాగే డిఎల్ఎఫ్ ఆటో లైసెన్సు కలిగిన వారికీ ఆటోలు కొనుగోలు చేయడానికి అనుమతించాలని, రోజు కు 100 ఆటో లు లాగిన్ కాకుండా 1000 ఆటో లకు లాగిన్ చేసి, లాగిన్ మరియు అప్రూవల్ తరువాత ఆటో లు వెంటనే డెలివరీ చేయాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో ట్రాన్స్పోర్ట్ కమీషనర్ ఒంటెత్తు పోకడలపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని బి. వెంకటేశం హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆటో జేఏసీ నాయకులూ ఎస్. అశోక్, బి. తిరుమలేశా గౌడ్, ఏం. జనార్దన్ రెడ్డి, ఎండి రఫీ, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల పదవులను బీసీలు చేపట్టాలి

దక్షిణ మధ్య రైల్వే ఓబీసీ ఉద్యోగుల సదస్సులో మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సర్పంచులుగా, ఎంపీపీలుగా, జడ్పీ ఛైర్మన్లుగా మంచిపదవులు చేపట్టేలా చూడాలని రైల్వే ఉద్యోగులకు మాజీ డీజీపీ, ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త డాక్టర్ జె.పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఉద్యోగుంటే ఉన్నత విద్యావంతులని, థింక్ ట్యాంక్ లాంటివాళ్లు కాబట్టి వీరంతా బీసీలకు వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. కాన్షీరాం బాటలో నడుస్తూ వాళ్లతో నామినేషన్లు వేయించాలని కోరారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం ఆడిటోరియంలో ఆదివారం జరిగిన దక్షిణ మధ్య రైల్వే ఓబీసీ ఉద్యోగుల ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
'విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉన్న మొత్తం జనాభాలో సగం మంది బీసీలే ఉన్నారు. ఆ లెక్కన అక్కడి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం ముగ్గురు బీసీ ఎమ్మెల్యే లు ఉండాలి. గుంటూరు పార్లమెంటు పరిధిలోనూ అంతే. కానీ ఎంతమంది ఉన్నారో మనం కళ్లెదుటే చూస్తున్నాం. తెలంగాణలోనూ అదే పరిస్థితి కనపడుతోంది. 17 పార్లమెంటు నియోజక వర్గాలకు గాను ఒక్కోదానికి ముగ్గురి చొప్పున చూసుకుంటే కనీసం 51 మంది బీసీ ఎమ్మెల్యేలు ఉండాలి. కానీ ఉన్నది మాత్రం 19 మందే. తెలంగాణలోను,ఆంధ్రప్రదేశ్‌లో భూములన్నీ కమ్మ, రెడ్డి వాళ్ల దగ్గర ఉన్నాయి. వాళ్లు మనతో వ్యవసాయం చేయిస్తున్నారు. అంటే మనం వాళ్ల పొలాల్లో కూలీలుగా మిగిలిపోతున్నాం. రాజకీయాల్లో కూడా అలాగే ఉంది. రాజకీయ వ్యవసాయంలో మాత్రం మనం కూలీలుగా మిగలకూడదు. మనం రాజకీయ వ్యవసాయం కూడా చేయాలి. ఇక్కడ ఈ సమావేశానికి ఇంతమంది ఓబీసీ నాయకులు రావడం చాలా సంతోషంగా ఉంది. మీరు ఒక్కొక్కరు మీ ప్రాంతాల్లో నాయకులుగా ఎదగాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జరుగుతున్న అన్యాయం తెలుసుకుని, దాన్ని అందరికీ చెప్పడానికే నేను రాజకీయాల్లోకి వచ్చి బీఎస్పీలో చేరాను. వాళ్లను కలవకూడదని అంటే నాకు చాలా కష్టంగా ఉంటుంది. అందుకే నేను ఆ పార్టీ నుంచి బయటకొచ్చి, కర్ణాటక బీఎస్పీవారితో కలిసి ఆలిండియా బీఎస్పీ అనే కొత్త పార్టీ పెట్టాను. ఒక పార్టీ వేదికగా మాత్రమే మనం ఇక్కడ మాట్లాడగలం. రాజకీయం అనే వృత్తిని మనం చేపట్టాలి. వృత్తిలో రాజకీయాలు, శాఖలు, సంఘాల్లో రాజకీయాలు కాదు. రాజకీయం అనే పూర్తిస్థాయి వృత్తి చేపట్టాలి. మనం చాలా వృత్తులు చేశాం. కల్లుగీశాం, చెప్పులు కుట్టాం, ఆవులు, గేదెలు కాశాం, పొలం పనులు చేశాం.ఇక అవన్నీ చాలు. రాజకీయాలను ప్రధాన వృత్తిగా తీసుకుందాం" అని పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి బీవీఎన్ సత్యన్నారాయణ, మీనాక్షి, సంధ్యారాణి, పలువురు రైల్వే ఉద్యోగులు, అధికారులు, ఉద్యోగసంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వాణినగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం బీఆ ర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్ ఆధ్వర్యంలో వాణి నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి తమ కాలనీలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రధానం గా సీసీ రోడ్లు, సిసి కెమెరాలు, భూగర్భ డ్రైనేజీ ఆధునీకరణ, చెట్లకొమ్మలు తొలగింపు, అసంపూర్తి బాక్స్ డ్రైన్ పనులు, లో ప్రెజర్ త్రాగునీటి సమస్యలతో పాటుగా, నీటి బిల్లుల బకాయి లను ఎత్తివేయాలని కాలనీ వాసులు, ఎమ్మెల్యేను కోరారు. దీని కి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, ఆయా సమస్యల పరిష్కారా నికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 20వ తేదీన ఆదివారం జరగబోయే బోనాల ఉత్సవాలకు తప్పకుండా హజరు రావాలని స్థానిక యువకులు, ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు






రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 13 : తెలుగు, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు నిలుస్తాయని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా గురుదేవో భవ, తెలంగాణ బోనాల ఉత్సవాలు జైజవాన్ జై కిసాన్ జై కళాకర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు లయన్ వెంకట రమణారావు, లయన్ లాలితారావు నిర్వహణలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోలేటి దామోదర్ గుప్తా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైజవాన్ జై కిసాన్ జై కళాకర్ సంస్థ ఆధ్వర్యంలో లక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కళలు తెలుగుజాతి సంపద అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం నాట్య గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్అడ్లూరి కాంత కుమారి, చక్కిలం అసోసియేట్ మేనేజింగ్ డైరెక్టర్ చక్కిలం సుధాకర్, ప్రొఫెసర్ శోభా దేశ్‌పాండే నంది అవార్డు గ్రహీత, జబర్దస్త్ ఫేమ్ లక్ష్మీకిరణ్ , వెబ్ సిరీస్ ఫేమ్ మాస్టర్ జయతీర్థ పాల్గొన్నారు.

## డా.అంబేడ్కర్ జాతీయ అవార్డు అందుకున్న డప్పోల్ల రమేష్




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :దళిత ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా –( గుంటూరు)చే 'డా. అంబేద్కర్ జాతీయ అవార్డు – 2015'ను ప్రముఖ కవి, రచయిత, ప్రజావాగ్గేయకారులు డప్పోల్ల రమేష్ అందుకున్నారు. విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో జరిగిన విశ్వవిద్యాలయ 39వ స్నాతకోత్సవంలో విశ్వవిద్యాలయం చైర్మన్ డా. స్వర్ణలతా దేవి , వైస్ ఛాన్సలర్ కృపాచారి అవార్డును ప్రదానం చేశారు. యూనివర్సిటీ చిహ్నంతో కూడిన మెడల్, మెమోంటో, సర్టిఫికెట్, నగదు బహుమతితో పాటు శాలువాతో సత్కరించారు.

## తెలుగు సాహితీవనం ఆధ్వర్యంలో విభిన్న పుస్తకావిష్కరణలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 13 : తెలుగు సాహితీవనం సమూహం ఆధ్వర్యంలో తెలుగు సాహితీ వనం 8వ వార్షిక మహోత్సవం సందర్భంగా విభిన్న పుస్తకావిష్కరణ, పురస్కారాల ప్రధానోత్సవాలు కార్యక్రమం రవీంద్రభారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు శాంతి కృష్ణ సభాధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ ఆచార్య కొలుకులూరి ఇనాక్ డాక్టర్ అంపశయ్య నవీన్ , పెద్దింటి అశోక్, ప్రత్యోధన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతి కృష్ణ సంపాదకత్వంలో 25 మంది ఔత్సాహిక కవులు రచించిన "విభిన్న" కథా సంపుటిని ఆవిష్కరించారు. అనంతరం తెలుగు సాహితీవనం నిర్వహించిన కవితా, కథా పోటీలలో విజేతలకు పురస్కారాలను ప్రధానం చేశారు. మధ్యాహ్నం జరిగిన సభలో తెలుగు సాహితీ వనం కవుల కవితల సంకలనం "మిళిత" ను అడిషనల్ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి సీనియర్ జర్నలిస్ట్ సత్యాజీతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో శీలా సుభద్రా దేవి, డాక్టర్ తంగెళ్ళ శ్రీదేవి రెడ్డి , డాక్టర్ సంపత్ కుమార్ , కొల్లూరు సోమశంకర్ , ఈనాటి సభకు సమన్వయకర్తలుగా సుమనా ప్రణవ్, కంచిపాటి వెంకట్ వ్యవహరించారు. తెలుగు సాహితీవనం కార్యనిర్వాహక సభ్యులు అరుణ సందడి, నవీన్ చంద్ర హొతా, డాక్టర్ రెడ్నం కృష్ణారావు, శ్రీధర్ రెడ్డి బిల్లా, శ్రీనివాస తుడుపునూరు, విజయ్ అప్పల , సహాయ సహకారాలు అందించారు.

# ఎమ్మెల్సీ కవితను దూషించినందుకే దాడులు చేశాం

● తీన్మార్ మల్లన్న తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి ● ఉద్యమాన్ని తప్పుదోవ పట్టిస్తున్న మల్లన్న ● కంచం, మంచం అన్నందుకే దాడులు ● ఆర్ కృష్ణయ్య ను సైతం కించపరిచిన చరిత్ర మల్లన్నది ● ఎమ్మెల్సీగా ఉన్న నీ మాటలు అదుపులో ఉండాలి ● బతుకమ్మను విశ్వవ్యాపితం చేసిన చరిత్ర కవితమ్మది ● బిడ్డ ఖబర్దార్ నీలాంటి ఊసరవెల్లికి బుద్ధి చెబుతాం ● తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ నేతల ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అందరి హక్కుల కోసం పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితను, మంచం , కంచం పొత్తు అంటూ దూషించినందుకే తీన్మార్ మల్లన్న పై దాడి చేశామని, తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోకుంటే దాడులు కొనసాగుతూనే ఉంటాయని యునైటెడ్ పూలే ఫ్రంట్ మరియు తెలంగాణ జాగృతి నేతలు హెచ్చరించారు. తీన్మార్ మల్లన్న వ్యవహారాన్ని తెలంగాణ సమాజం గమనించాలని, సోదరి సమానురాలను వెకిలి మాటలతో హేళన చేయడం శాసన మండలి సభ్యుడిగా మల్లన్నకు తగదని వారు అన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడారు. యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ బోళ్ళ శివశంకర్ మాట్లాడుతూ.. మహిళా బిల్లు, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు, బిసిల 42 శాతం రిజర్వేషన్లపై పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితను వ్యక్తిగతంగా దూషించడం ఆమె చేస్తున్న ఉద్యమాలను పక్కదారి పట్టించడమే అవుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలా పోరాడాల్సిన సమయం ఇదిని అన్నారు. కంచం, మంచం అన్నందుకే తీన్మార్ మల్లన్న పై దాడులు చేశామని వెల్లడించారు. ఆయన బ్లాక్ మెయిల్ రాజకీయాలు చూడలేకనే కాంగ్రెస్, బిజెపిలు బయటకు నెట్టేశాయని అన్నారు. అనంతరం జాగృతి సంస్థ అధికార ప్రతినిధి డాక్టర్ ఎల్చాల దత్తాత్రేయ మాట్లాడుతూ.. శాసనమండలి సభ్యుడిగా ఉన్న తీన్మార్ మల్లన్న తన మాటలను అదుపులో పెట్టుకోవాలని అన్నారు. క్యూనిస్ పేరిట సెటిల్మెంట్లు చేస్తున్న వ్యక్తి గురించి బీసీలు ఆలోచించాలని అన్నారు. రాజకీయ పబ్బం కోసమే బీసీలను వాడుకుంటున్నాడని తెలిపారు. బీసీల రిజర్వేషన్ కోసం ఎమ్మెల్సీ కవిత ఇచ్చిన రై లు రోకోకు బీసీ నేత ఆర్ కృష్ణయ్య, సిపిఎం నేత వెస్లీ వంటి నేతలు మద్దతు తెలిపిన విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు. అగ్రకులంలో పుట్టినా, కుల, మతాలకు అతీతంగా పోరాడుతున్న కవితను దూషించడం తగదన్నారు. బతుకమ్మ, బోనాలను విశ్వవ్యాప్తం చేసిన విషయాన్ని గుర్తించాలన్నారు. బీసీల ఆరాధ్యుడు ఆర్ కృష్ణయ్యను సైతం కించపరిచిన చరిత్ర తీన్మార్ మల్లన్నదని గుర్తు చేశారు. మాటలను బేషరతుగా వెనక్కి తీసుకోకుంటే మరిన్ని దాడులు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జాగృతి స్టేట్ యూత్ ప్రెసిడెంట్ సంపత్ గౌడ్, పూలే ఫ్రంట్ కోఆర్డినేటర్ ఆలకుంట హరి, రాష్ట్ర కోకన్వీనర్ ఎలుకొండ రామ్ కోటి, రాష్ట్ర కోకన్వీనర్ పెద్దాపురం కుమారస్వామి, వడ్డెర సంఘం అధ్యక్షుడు మారన్న, రజక సంఘం నేత కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సిప్ అకాడమీ గ్రాడ్యుయేషన్ డే



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అబాకస్ ద్వారా విద్యార్థుల్లో జ్ఞాన నైపుణ్యం, మేధాశక్తి బలపడి వారి ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆదివారం హిమాయత్ నగర్ ప్రాంత సిప్ అకాడమీ వారి గ్రాడ్యుయేషన్ డే మరియు ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని స్థానిక సెంట్రల్ పార్క్ హోటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా హెడ్ కిరీట్ షా, సైకియాట్రిస్ట్, మోటివేషనల్ స్పీకర్ జవహర్లాల్ నెహ్రూ పాల్గొన్నారు. బ్రాంచ్ హెడ్ సంధ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అతిథులు తమ సందేశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా ఇటీవల నగర శివారు శంషాబాద్ లో సిప్ సంస్థ ప్రాంతీయ ప్రాడిజి పోటీలను నిర్వహించింది. ఈ పోటీలలో 3,100 మంది విద్యార్థులు పాల్గొని బహుమతులను గెలుచుకున్నారు. హిమాయత్ నగర్ బ్రాంచ్ నుంచి దాదాపు 35 మంది పెర్ఫామ్ అవార్డ్స్, 15 మంది విన్నర్ బహుమతులను అందుకున్నారు. వీరందరికీ సెంట్రల్ పార్కు నందు అతిథుల చేతుల మీదుగా వారి తల్లిదండ్రుల సమక్షంలో బ్రాంచ్ హెడ్ ఘనంగా బహుమతులను అందజేశారు. వీరితోపాటు గత 3 సంవత్సరాలుగా ఫౌండేషన్, అడ్వాన్స్డ్, గ్రాండ్ మాడ్యూల్ లెవెల్స్ పూర్తి చేసుకున్న దాదాపు 26 మంది విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సత్కరించారు. కన్నుల పండుగ జరిగిన ఈ వేడుకలను తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. అబాకస్ ద్వారా తమ పిల్లలు చదువులో చురుకుగా ఉంటున్నారని అన్నారు. వారిలో మానసిక దృఢత్వం రెట్టింపుగా ఉందని పేర్కొన్నారు.

# సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల లోగోను ఆవిష్కరించిన చాడ వెంకట్ రెడ్డి

## మహాసభల విజయవంతానికి ఇంటింటికీ సీపీఐ పేరుతో ప్రచారం నిర్వహించాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల లోగోను ఆవిష్కరించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి గారు. ఈ మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం హిమాయత్ నగర్ లోని రాజ్ బహదూర్ హాల్ లో జరగగా, సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ. నర్సింహా, కలవేణి శంకర్, శ్రామిక మహిళా ఫోరం జాతీయ నాయకురాలు ప్రేమ్ పావని, రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షుడు ఎండీ. యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఈ. ఉమామహేష్ ,సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ.దామోదర్ రెడ్డి,లక్ష్మీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, డీహెచ్ పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్,అధ్యక్షులు ఏసురత్నం ఏఐటీయూసీ సీనియర్ నేత రత్నాకర్ రావు, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిపిఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా సిపిఐ కార్యకర్తలు ఇంటిఇంటికి వెళ్లి పార్టీ లక్ష్యాలను వివరిస్తూ వారి వద్ద చందలను వసులు చేసి మహాసభలను జయప్రదం కోసం పని చెయ్యాలని కార్యకర్తలను కోరారు. మేడ్చల్ జిల్లాలో పార్టీ అనేక బస్తిలను వేసి వేలాది మందికి గుడిసెలను వేసి భములను పంచిన చరిత్ర ఉందని ఆ చరిత్రను చెప్పుతూ,ప్రజల కోసం నిత్యం పని చేసే పార్టీ సిపిఐ అని ప్రచారం చెయ్యాలని రానున్న రోజులో మహాసభల అనంతరం ప్రభుత్వ భూములను పేదలకు పంచడానికి ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రచ్చ కిషన్, స్వామి,హరినాథ్,కృష్ణ,శ్రీనివాస్, సత్య ప్రసాద్,జిల్లా నాయకులు ప్రమీల,మహాలక్ష్మి,గిరిజ,యాదయ్య, బాబు,జంగయ్య,బాపూరాజు,అజీజ్,పరమేశ్వర్,ఐల య్య,రమేష్,వెంకటేష్,మనోహర చారీ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి లక్ష్మి మృతి బాధాకరం : రేగళ్ళ సతీష్



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పత్తి కుమార్ తల్లి పత్తి లక్ష్మి మృతి బాధాకరమని రేగళ్ళ సతీష్ రెడ్డి అన్నారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో నిరుకొండ సతీష్ బాబు, ఎస్ ఏ రహీం, శివకుమార్, కొప్పుల కుమార్, కిట్టు, కృష్ణ తదితరులు ఉన్నారు

# బాలానగర్ కల్తీ కల్లు బాధితులకు మంత్రి పరామర్శ

**నిమ్స్‌లో బాధితులను కలిసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**బాధితులకు ధైర్యం చెప్పిన మంత్రి**

**వైద్యుల నుంచి ఆరోగ్య వివరాలు తెలుసుకున్న లక్ష్మణ్ కుమార్**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని బాలానగర్ రైల్వే స్టేషన్ పరిధిలో కల్తీ కల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషాదకర సంఘటనపై రాష్ట్ర సామాజిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో సమీక్ష నిర్వహించి అవసరమైన మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు సూచించారు. "ప్రతీ బాధితుడి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం పూర్తిగా బాధ్యత తీసుకుంటుంది. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు," అని మంత్రి మీడియాతో మాట్లాడారు. మంత్రి అడ్లూరితో పాటు ఖైరతాబాద్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు నారి కేల నరేష్, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా బాధితులను పరామర్శించారు.

# డా. బండారు సుజాతా శేఖర్‌కు చరఖా అవార్డు...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ రచయిత్రి గాయకురాలు రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు డా. బండారు సుజాతా శేఖర్ చరఖా అవార్డు ను అందుకున్నారు మహాత్మా చరఖా అవార్డుల ప్రధానం గాంది భవన్లో జరిగింది. గాంధీ గ్లోబల్ ఫ్యామిలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ శాంతికి గాంధీజీ బోధనలు అవసరమని బండారు పేర్కొన్నారు..సత్యం అహింస విధానాలు నేడు సమాజానికి అవసరమని ఆమె అన్నారు. పర్యావరణ పరిరక్షణ తోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని బండారు.సుజాతా శేఖర్ పేర్కొన్నారు. ఈమెరకు ఈ వివరాలను బండారు బుచ్చయ్య శేఖర్ గుప్త ఓ ప్రకటనలో తెలిపారు.

# నాంపల్లి క్రిమినల్ కోర్టు ఆవరణలో బోనాల సంబురాలు

**ఏ మహిళా న్యాయవాదుల భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు స్మమర్పణ**

**ఏ పోతురాజుల విన్యాసాలతో కోర్టు ఆవరణ దద్దరిల్లిన వేళ... న్యాయవాదుల మొక్కులు చెల్లింపు**




(సోమాజిగూడ/మేజర్ న్యూస్):నాంపల్లి క్రిమినల్ కోర్టు ఆవరణ బోనాల సందడితో కళకళలాడింది. ఆదివారం రోజున కోర్టు ఆవరణలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో సాగాయి. మహిళా న్యాయవాదులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చనలు చేసి బోనాలను సమర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ రవి కిషోర్, ప్రధాన కార్యదర్శి శ్రీ రమణ గౌడ్ హాజరయ్యారు. పోతురాజుల విన్యాసాల నడుమ న్యాయవాదులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు రవి కిషోర్ మాట్లాడుతూ, "అమ్మవారి ఆశీస్సులతో న్యాయవాద మిత్రులందరికీ శాంతి, విజయాలు కలగాలని కోరుకుంటున్నాం," అని అన్నారు. ఈ ఉత్సవంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవీందర్, చంద్ర మోహన్, మాజీ అధ్యక్షుడు కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు తిరుపతి వర్మ, అశోక్ రెడ్డి, న్యాయవాదులు షావుకారు శ్రీనివాస్, అమర్ గుప్త, గంప వెంకటేశం, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలు న్యాయవాదుల సమాజం మధ్య ఆధ్యాత్మికత, ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి. కోర్టు ఆవరణను హర్షాతిరేకాల నడుమ భక్తిశ్రద్ధలతో నిండి పోయింది.

## తమ కీలక పంపిణీదారు కమల్ వాచ్ కంపెనీతో కలిసి 'కాక్‌టెయిల్స్' కలెక్షన్‌ను విడుదల చేసిన రాగ బై టైటాన్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తమ తాజా కాక్‌టెయిల్ కలెక్షన్ వాచ్‌ల విడుదలను పురస్కరించుకుని, హైదరాబాద్‌లోని ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని టైటాన్ రాగ నిర్వహించింది. సాహసోపేతమైన నేటి మహిళలు తమదైన ముద్ర వేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన స్టేట్‌మెంట్ వాచ్‌ల ప్రత్యేక ప్రదర్శనను ఇక్కడ చేశారు. ఫ్యాషన్ మరియు సోదరభావాన్ని మిళితం చేసిన ప్రత్యేక కార్యక్రమాల ద్వారా థీమ్‌కు ఇన్‌ఫ్లుయెన్సర్లు లక్ష్మీ రెడ్డి, తహెరా ప్రాణం పోశారు. ఈ కార్యక్రమంలో టైటాన్ రాగ, మల్టీ బ్రాండ్ రిటైల్ – నేషనల్ సేల్స్ హెడ్ , రాహుల్ పాండే, హైదరాబాద్‌లో రాగ యొక్క కీలక పంపిణీ భాగస్వామి అయిన కమల్ వాచ్ కంపెనీ డైరెక్టర్ రాజేందర్ తోట్ల పాల్గొనటంతో పాటుగా ఈ ప్రాంతం పట్ల మరియు దాని స్టైల్–ఫార్వర్డ్ మహిళలతో కూడిన శక్తివంతమైన సమాజం పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# పార్కు సుందరీకరణ పనులు ప్రారంభం

హయత్ నగర్, మేజర్ న్యూస్: డివిజన్ పరిధిలోని కాస్మొపాలిటన్ కాలనీ పార్కులో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, విశ్రాంతి కోసం రూ.7.60 లక్షలతో మిగిలిన పార్కు పనులను స్థానిక కార్పొరేటర్ నరసింహారెడ్డి కాలనీవాసులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొత్తగా వాకింగ్ ట్రాక్ నిర్మాణం, గ్రీనరీ అభివృద్ధి కోసం మొక్కలు నాటడం, పార్కు పరిసరాలు స్వచ్ఛత, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాలనీలో ఉన్న ఓపెన్ స్పేస్ గల బేస్మెంట్ గ్రౌండ్లో నూతన బోరు, చైన్ లింకు ఏర్పాటు కోసం రూ.15 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనరసింహ, శ్రీనివాస రావు, గిరిజాల శ్రీకాంత్, గంజి సత్తయ్య, భాస్కర్, జ్ఞానేశ్వర్, సుధాకర్ రెడ్డి, గట్టు మల్లు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





వారం వారం పూలహారం కార్యక్రమం భాగంగా ఈ రోజు నాంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మనోహర్ బాబు గారు, గ్రేటర్ హైదరాబాద్ మాల మహానాడు అధ్యక్షుడు మహేందర్ శ్రీనివాస్ గారు, శీనన్న నాయకులు తిమ్మరాజు గారు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అయోధ్య గారు, మాల మహానాడు నాయకుడు పాలడుగు శ్రీనివాస్ గారు, వెంకటేష్ గారు, ఖైరతాబాద్ నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు గిరి గారు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.బంజారాహిల్స్,మేజర్ న్యూస్:

## సృష్టి నిలయ, లయకారుడు విశ్వకర్మ పరమాత్మ : 'విశ్వకళావిరాట్' డా.శాంతి కృష్ణ ఆచార్య




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఒక వ్యక్తి ఆత్మ దేహం నుండి విడిపోయినంత మాత్రాన మరణించినట్లు కాదని ఆ వ్యక్తిని గురించి లోకం ఎవరు స్మరించని నాడు నిజమైన మరణం పొందినట్లని అప్పటివరకు వారు సజీవ చిరంజీవులేనని బతుకమ్మ తల్లి గ్రంథకర్త,విశ్వకళావిరాట్, డా.శాంతికృష్ణ ఆచార్య అన్నారు. భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ,తెలుగువారి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన నందమూరి తారక రామారావుల సంస్మరణలో తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక ఛైర్మెన్ పోలోజు రాజకుమార్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో జాతీయ పురస్కారాలను ప్రదానం చేసారు. కార్యక్రమంలో తెలుగువెలుగు జాతీయ అధ్యక్షులు డా.రంగిశెట్టి రమేశ్, దైవజ్ఞశర్మ, డా.పొడిశెట్టి విష్ణువర్ధన్, డా.శాంతిబాయి, అమృతపూడి రేవతి, డా.ప్రశాంతి,డా.పోలోజు భాస్కరాచార్యులు అతిథులుగా హాజరయ్యారు.

# మైనార్టీల బలోపేతానికి కృషి చేద్దాం

## నాయకులకు మోసిన్ ఖురేషి విజ్ఞప్తి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రానున్న ఎన్నికల్లో స్థానికులకు తగు ప్రాధ్యానత ఇవ్వడం అలాగే మైనార్టీ సమాజానికి న్యాయం జరిగే విధంగా మనమందరం కృషి చేయాల్సిన అవసరముందని సికింద్రాబాద్ జిల్లా మైనార్టీ విభాగం డీసీసి చైర్మెన్ మోసిన్ ఖురేషి పిలుపునిచ్చారు. ఈ మేరకు మైనార్టీ విభాగం డీసీసి ప్రధాన కార్యదర్శి మన్సూర్ బాబు ఖాన్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మోసిన్ ఖురేషి ముఖ్యఅతిథిగా పాల్గొని వారి సహచరులకు దిశనిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 నుండి 30 సంవత్సరాలుగా ఎంతో మంది మైనార్టీ నేతలు పార్టీకి సేవలు అందించడంతో పాటు వారి కుటుంబ సభ్యులు కాంగ్రేస్ పారీక్టి తోడుగా నిలిచారు. ఇన్ని సంవత్సరాల అనంతరం ప్రజా శ్రేయస్సు కోరే రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా రావడంతో మాకు సమ్మకం కలుగుతుంది. రానున్న ఉప ఎన్నికల్లో స్థానికంగా ఉన్న మైనార్టీ నేతకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తు ప్రతీ కుటుంబం బలోపేతానికి మనమందరం కలిసి కృషి చేయాల్సిన అవసరముందని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీసి ప్రాధాన కార్యదర్శి లతీఫ్ బాబు ఖాన్, జూబ్లీహిల్స్ వైస్ చైర్మెన్ ఇక్బాల్, రహ్మత్‌నగర్ డివిజన్ మైనార్టీ విభాగం అధ్యక్ష్యులు అహ్మద్, యూత్ విభాగం అధ్యక్ష్యులు ఓమర్ అలీ, ఆజం, తస్కిన్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేతకు ఘోర అవమానం

**ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం -మాగంటి వజ్రనాథ్**







జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజ కవర్గానికి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలందించిన దివంగత నేత మాగంటి గోపినాథ్ కి ఘోర అవమానం జరిగిందని ఆయన అన్న మాగంటి వజ్రనాథ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. యూసఫ్‌గూడ డివిజన్ కమలాపురి కాలనీలో నిర్మించిన సీసీ రోడ్ శిలాఫలకంలో, దివంగత గోపినాథ్ పేరు ప్రస్తావించకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

ఇది ఆహర్నిశలు ప్రజల కోసం పనిచేసిన ఒక నేత పట్ల ఆప్యాయత లేని రాజకీయ దురుద్దేశం. ఒక వ్యక్తిని మర్చిపోవచ్చు కానీ, ఆయన సేవలను ప్రజలు మరచిపోలేరు. ఇది ప్రోటోకాల్ విరుద్ధం, ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య. ప్రజలు దీన్ని ప్రశ్నించకుండా ఉండరని మాగంటి వజ్రనాథ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనపై ఆయన ఘాటు విమర్శలు చేశారు. "ఇది మాగంటి గోపినాథ్ పేరును తుడిచిపెట్టాలనే కుట్ర. ఇది తలపెట్టిన వారికి బూమరాంగ్ అవుతుంది. జూబ్లీహిల్స్ ప్రజలు దీన్ని ఖండించి, తగిన బుద్ధి చెబుతారు" అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై స్థానిక నాయకులు, గోపినాథ్ అభిమానులు పెద్ద ఎత్తున స్పందించనున్నట్లు సమాచారం.

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR**
**O.S.NO. 286 of 2025**

**Between:**
Sri. Gundamoni Krishna Yadav and others
**.....Plaintiffs**
**AND**
The Tahsildar Saroornagar Mandal Ranga Reddy District and another
**.....Defendants**

**To,**
**All concerned**

Take the notice that the plaintiffs have filed suit for declaration to declare the plaintiffs as legal heirs of Late Sri Gundamoni Mallesh and Late Smt.Gundamoni Savithri. You are hereby directed to appear before THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT AT:LB.NAGAR on 24-07-2025 at 10:30 am in respect of the above case as otherwise, the matter will be declared in your absence.

**SCHEDULE OF PROPERTY**

All that Part and parcel of premises bearing House no.9-3-160 (New), (Old) No.9-3-83), admeasuring 76Sq.Yards or equivalent to 63.5Sq.Mts , having Plint area of 500Sq.Feet , with A.C.C Sheets , situated at Katikonikunta, Champapet Old Village, Saroornagar, Revenue Mandal, RangaReddy District, G.H.M.C, under L.B.Nagar Circle. Registration Sub-District Champapet and bounded by: **NORTH** : Neighbor's Land,**SOUTH:** 12' Feet Wide Road, **EAST** : House no.9-3-161, **WEST:** House no.9-3-159

**P HEMANTH SAGAR**
ADVOCATE
Office: H.no.1-216 Near Jillelaguda Municipal Office, Opp.Medplus, Balapur Mandal, Ranga Reddy District,Telangana-500097.
**Phone:8019811445.**

# పోతురాజు వేషదారున్ని సన్మానించిన కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సాంస్కృతికి ప్రత్యేకగా బోనాల పండుగ అని, బోనాలు మన సాంస్కృతిక, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో గత 32 సంవత్సరాలుగా నిర్విరామంగా గోల్కొండ, సుల్తాన్ సాయి గౌలిపుర దేవాలయాలలో మరియు వివిధ జిల్లాలతో పాటు పాత నగరంలో బోనాల పండుగను పురస్కరించుకొని పోతరాజుగా వేషాన్ని నిత్యం ధరిస్తున్న సోమ విజయ్ ముదిరాజ్ ను కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి ఘనంగా సన్మానించి, శాలువా, పూలమాల, జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసం అమ్మవారి బోనాల పండుగ జాతరను నగరంలో పండుగ జాతర ఊరేగింపు ఉత్సవాలను సోదర భావంతో ఐక్యంగా ఉత్సాహంగా జరుపుకోవాలని నగర ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా పోతురాజు సోమ విజయ్ ముదిరాజ్ మాట్లాడుతూ .. ఈ సందర్భంగా సోమ విజయ్ పోతురాజు మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా పోతరాజు గా కలను గుర్తించి సన్మాని సన్మానాన్ని ఎంపిక చేసి అందుకు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఈ సందర్భంగా ప్రముఖ పోతరాజు సోమ విజయ్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. బోనాల పండుగను పురస్కరించుకొని గోల్కొండ అమ్మవారి దీవెనలతో అన్న ప్రసాద కార్యక్రమాలను కూడా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నగర మాజీ అధ్యక్షులు ఎన్. గౌతమ్ రావు, బిజెపి సీనియర్ నాయకులు ఎం శాంరాజ్ ముదిరాజ్, రాజిరెడ్డి, నందకిషోర్ యాదవ్, ప్రవీణ్, సునీల్ మరియు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ కోఆర్డినేటర్లు జి మణికంఠ, ఏం మల్లికార్జున్, జి వేణుగోపాల్ ముదిరాజ్, జగదీశ్వర్ చారి తదితరులు శ్రీ సోమ విజయ్ పోతురాజుకు ఈ సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సామాజిక రాజకీయస్థితి ప్రతిబింబించేలా నాటకాలు

## రవీంద్ర భారతిలో ప్రారంభమైన తనికెళ్ళ భరణి రంగస్థల స్వర్ణోత్సవ వేడుకలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 13: నలభై ఏళ్ళ క్రితం రాసిన నాటకాలైనా ప్రస్తుత సామాజిక రాజకీయస్థితిని ప్రతిబింబించేలా ప్రముఖ రచయిత సినీనటుడు తనికెళ్ల భరణి రచన చేశారని ప్రముఖ చలన చిత్ర నటులు ప్రకాష్ రాజ్ ప్రశంసించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో సంగమం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో రెండు రోజులు పాటు జరిగే తనికెళ్ళ భరణి రంగస్థల స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు డాక్టర కెవి రమణాచారి, ప్రకాష్ రాజ్, తమ్మారెడ్డి భరద్వాజ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ.. సాంస్కృతిక రంగానికి తులసి దళం, బిల్వదళం తనికెళ్ల భరణి అని కొనియాడారు. ప్రముఖ నిర్మాత, దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాతుతూ.. తనికెళ్ళ భరణి తన నటన ద్వారా నవ్వించగలరూ .. ఏడిపించగరని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్క శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, శాంత బయోటిక్స్ ఎం.డి. కెకె వరప్రసాదరెడ్డి, నటి జయలలిత, నటులు అశోక్ కుమార్ , గాయని యశస్విని, సంగమం ఫౌండేషన్ అధ్యక్షులు సంజయ్ కిషోర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన జింబా ద్వీపం , గో గ్రహణం, చల్ చల్ గుర్రం నాటకాలు ఆకట్టుకున్నాయి. సభకు ముందు ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావుకు నివాళులు అర్పించారు.



# శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారికి ఎమ్మెల్యే తలసాని ప్రత్యేక పూజలు

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉజ్జాయినీ మహంకాళి అమ్మవారి ని దర్శించుకున్నారు. ఆషాడ బోనాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆయన సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జాయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయన కు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పరిసరాలలో కలియతిరుగుతూ భక్తులను ఆప్యాయంగా పలకరించి ఏర్పాట్లపై ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా భక్తులు ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్ లో నిల్చున్న భక్తులకు వాటర్ బాటిల్స్ ను ఆయన పంపిణీ చేశారు.



# శ్రీ వెంకటరమణ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షులుగా రవీంద్రనాథ్, జనరల్ సెక్రటరీగా రాములు నాయక్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటరమణ కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ నూతన అధ్యక్షులుగా యం. రవీంద్రనాథ్, ఉపాధ్యక్షులుగా సుధాకర్రెడ్డి, జనరల్ సెక్రటరీగా రాములునాయక్, జాయింట్ సెక్రటరీగా జగదీశ్వర్రెడ్డి, ట్రెజరర్గా రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కరుణాక ర్రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటి సభ్యులకు కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలుపుతు కాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా కాలనీలో జరిగిన సమావేశంలో పాత కమిటి సభ్యులు, కాలనీ వాసులు నూతన కార్యవర్గంను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నవీన్కుమార్, మాజీ సెక్రటరీ వెంకటేష్, మల్లేష్, సతీష్రెడ్డి, వెంకటేశ్వర్రెడ్డి, కిషన్గౌడ్, భాస్కర్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక ధారుడ్యాన్ని పెంపొందిస్తాయి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఎంఎన్ ఆర్ బ్యాడ్మింటన్ కోర్ట్ లో విస్టా బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ పోటీలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడు తూ...క్రీడలు శారీరక ధారుడ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. యువత క్రీడల్లో రాణించి పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్య క్రమాలు మునుముందు కూడా కొనసాగించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



అల్లాపూర్, మేజర్ న్యూస్: కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ లో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించబడుతున్న రోడ్డు నంబర్లు 8, 9, 11 పూర్తయ్యాయి. ప్రస్తుతం రోడ్ నంబర్ 10 లోని లాస్ట్ సన్న గల్లీలో జరుగుతున్న సీసీ రోడ్ అభివృద్ధి పనులను డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ గారు స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ, "ప్రజల సౌకర్యం కోసం గౌరవ ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు గారి సహకారంతో మంజూరు చేసిన నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ, అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. పనుల్లో నాణ్యత పరిమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, యాదవ రెడ్డి, రవీందర్ రెడ్డి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## చోరీలకు పాల్పడుతున్న పాత నిందితుడిని అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ సౌత్ ఈస్ట్ జోన్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: దురఅలవాట్లకు,దుర వ్యసనాలకు బానిసై ఇళ్ళల్లో చోరీలకు పాల్పడి జైలుకు వెళ్ళిన తిరిగి నేర ప్రవృత్తిని మార్చుకోలేని పాత నిందితుడిని టాస్క్‌ఫోర్స్ సౌత్ ఈస్ట్ జోన్ పోలీసులు అదుపులోకి తీసుకునిఅతనివద్దనుంచి రూ.5,97,800 నగదును స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....డబీర్‌పురాలోని షా కాలనీకి చెందిన షేక్ హఫీజుద్దీన్ (22) వాల్ పెయింటర్‌గా పనిచేస్తుంటాడు. దుర వ్యవసనాలకు బానిసై,విలాసవంతమైన జీవనాన్ని గడిపేందుకు ఇళ్ళల్లో చోరీలకు పాల్పడి పలుమార్లు పోలీసులకు పట్టుబడి,జైలు జీవితాన్ని గడిపినప్పటికి, అతని ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదని ఆయన చెప్పారు. ఈనెల 11వ తేదిన మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో రెయిన్‌బజార్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో గంగానగర్‌లోని వహీదున్నీసాబేగం మజీద్ ప్రాంతంలో స్కూటీ డిక్కీనుంచి నకిలీ తాళాలతో డిక్కీ తెరిచి,నగదు డబ్బును సత్కరించి వెళ్ళుతుండగా, విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు రెయిన్‌బజార్ పోలీసులతోకల్సి పాత నిందితుడిని అరెస్టుచేసి,అతనివద్దనుంచి నగదును స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు,ఎస్.ఐ.లు రామారావు,ఎం.మధు,సౌత్ ఈస్ట్ జోన్ సిబ్బంది, రెయిన్‌బజార్ పోలీసులు పాల్గొన్నారు.

## 95వ అవార్డు అందుకున్న భరత నాట్య గురువు 'రాగరంజని'!

### శత్రువులు కూడా మనకు మేలే చేస్తారు,పాఠాలు నేర్పుతారు! : రాగరంజని

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : భరత నాట్య గురువు ,రాగానాట్యాలయ డైరెక్టర్ 'రాగరంజని' 95వ అవార్డును అందుకున్నారు. సెంచరీ అవార్డులు కొట్టాలనే సంకల్పానికి ఆమె చేరువ అయ్యారు.శిఖరం ఆర్ట్ థియేటర్స్ గురుపౌర్ణమిని పురస్కరించుకుని గురువందనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వేడుకలో రాగరంజని గౌరవ అతిథిగా హాజరవడమే కాకుండా గురుసత్కారంలో భాగంగా తన 95 వ అవార్డును అందుకున్నారు.మహ్మద్‌షరీఫ్ (టీవీ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్),దైవజ్ఞశర్మ(సరస్వతీ ఉపాసకులు),దామోదరం నాగేందర్,ఎంవీ సుబ్రహ్మణ్యం అతిథులుగా హాజరయ్యారు. శిఖరం 'కృష్ణ .జి.' ఈ కార్యక్రమాన్ని త్యాగరాయగానసభలో నిర్వహించారు.గురువుల ఆశీస్సులు శిష్యులకు ఉంటాయన్నారు. పాజిటవ్ దృక్పథం అవసరమని, మనకు మేలుచేసే వెన్నెముకలా ఉండే వారే మనకు సన్నిహితులని రాగరంజని అన్నారు. శతృవులు కూడా మనకు మేలు చేసే వారేనని, ఎలాంటి వారు మనకు పడరో, మనల్ని




వెనక్కుతోస్తారో శత్రువులే మనకు నేర్పుతారని ఆమె అన్నారు. జీవితంలో ముందుకు పోతూనే ఉండాలని, దుఃఖం వద్దని,సంతోషంగా ఉండాలని ఆమె కోరారు.తనకు 95వ అవార్డు రావడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు.

## గోల్కొండ కోటలో శ్రీజగదాంబిక-శ్రీమహంకాళి అమ్మవారికి ఆరవ బోనంను సమర్పించిన భక్తులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గోల్కొండ కోటలోగల చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక-శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు ఆరవ బోనంను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా అమ్మవారికి బోనాలు సమర్పించి,తమ మొక్కుబడులను సమర్పించుకున్నారు. పోతరాజుల విన్యాసాలు,డప్పు వాయిద్యాలు,శివసత్తుల శిగాలు,యువకుల, చిన్నారుల కేరింతలతో గోల్కొండ కోటలోని అమ్మవారి దేవాలయ ప్రాంగణం అంతా బోనాల సంబరాలతో మోరుమ్రోగిపోయింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి, ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిబాబు,సభ్యులు,ఆలయ ట్రస్ట్ బోర్డు ఈ.వో. సి. వసంతల ఆధ్వర్యంలో ఆలయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యుత్,బల్దియా, రెవెన్యూ,పోలీస్ శాఖ,ఆర్.అండ్ బి.,అగ్నిమాపక శాఖ, జలమండలి,దేవాదాయ శాఖ తదితర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా టోలిచౌకి డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యంలో భారీ ఏత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి,శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

## మానవతావాదులు బాబురావు పటేల్,సుశీలారాణి పటేల్ : కేబీలాల్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :కేబీలాల్ సమాజసేవకుడు. బాబురావు పటేల్ ,సుశీలారాణి పటేల్ మహారాష్ట్రకు చెందిన వారు.వీరి అభిమానిగా .ప్రచారకునిగా కేబీలాల్ ఈ దంపతుల కీర్తిని వ్యాప్తి చేస్తున్నారు. కేబీలాల్ ఓ పత్రికాప్రకటనలో పటేల్ దంపతులు ప్రతిభను ఈ విధంగా తెలిపారు.-బాబురావు ఫిల్మ్‌ప్రొడ్యూసర్,డైరెక్టర్, మాజీ ఎంపీ,జర్నలిస్టు, సంగీత వేత్త ..ఇలా ఎన్నో రంగాల్లో ఆయన ప్రతిభావంతుడు. అన్నింటికి మించి మానవతావాది.సుశీలారాణి హిందిసినిమాలో ౣ(2)హీరోయి న్‌గా నటించారు.రచయిత్రి, సమాజసేవకురాలు.ప్రపంచశాంతికోసమే సంగీత సాధన సుశీలారాణి సంగీతసాధన సాగింది. సమాజసేవే ఈ దంపతులు ఆలోచన,మాటా,సంకల్పం,పరుగు..దైవంపై బాబురావు పటేల్ సుదీర్ఘ వ్యాసపరంపరలు అందించారని,సనాతన ధర్మంపై ఆయనకు అపారనమ్మకమని అన్నారు. ఈ దంపతులు మన సాంస్కృతిక రాయబారులు! 'మల్టీ టాలెంటెడ్ సూపర్ కపుల్ -బాబురావు పటేల్,సుశీలారాణి పటేల్!'- అని కేబీలాల్‌పేర్కొన్నారు.

## ఉస్మాన్‌గంజ్‌లోని శ్రీకనకదుర్గ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పలువురు నేతలు




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌: ఉస్మాన్‌గంజ్‌లోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో ఆదివారం జరిగిన అమ్మవారి బోనాల ఉత్సవాలకు బల్దియా ఫ్లోర్ లీడర్ జి. శంకర్ యాదవ్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,,కార్పొరేటర్లు రాకేష్ జైస్వాల్,సురేఖ ఓంప్రకాష్,గోషామహల్ బి.ఆర్.ఎస్.ఇన్‌ఛార్జీ ఆర్.వి.మహేందర్‌కుమార్,బి.ఆర్.ఎస్. సీనియర్ నేతలు ఆనంద్‌కుమార్‌గౌడ్,గొడుగు గోపి యాదవ్,శాంతిదేవి,భాగ్యలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ శశికళ మిశ్రా,నరేందర్ యాదవ్,యాదగిరి,పి. రాంబాబు,అశోక్‌కుమార్ తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వినయ్‌కిశోర్ ప్రత్యేకంగా ముఖ్య అతిథులందరిని ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

## కడ్లేకార్ పరమేష్ జీ కి జాతీయ అవార్డు



తెలుగు సంస్కృతి సాహితి బుక్ ఆఫ్ రికార్డ్ నుండి కడ్లేకర్ పరమేశ్ కు జాతీయ అవార్డు ను ఆదివారం హైదరాబాద్ లో అందుకున్నారు.అందులో భాగంగా పరమేశ్వర్ మాట్లాడుతూ, దేశం కోసం ధర్మం కోసం కలిసికట్టుగా పనిచేయాలని ఐక్యమత్యంతో సేవాభావంతో ముందుకు నడవాలని జాతీయ అవార్డు అందుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.తెలంగాణ ఉద్యమంలో తన వంతు కృషి నేను చేశాను అనేక సేవా రంగాలలో పాల్గొనను చాలా కష్టపడి పని చేశాను, ప్రతి ఒక్కరూ దేశం కోసం పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో, చైర్మన్ డాక్టర్ గౌరీ శంకర్, ఉమా దేవి, లక్ష్మీ , అనిత మంజుల తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జేఏసీ కన్వీనర్,రాజేశ్వరీ రెడ్డి, మంజుల పూజారి, సేన పతి, రోజా, కాంచన్ జోషీ తదితరులు పాల్గొన్నారు

## బాలల నృత్యాలు సమ్మోహనం...!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స అకాడమీ వ్యవస్థాపకులు విక్కీమాస్టర్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ వేడుకలు త్యాగరాయగానసభలో వేడుకగా జరిగాయి.నాట్యగురువులు-క్రిష్ణప్రియ,పాలకొల్లు ఆనందమయి, శ్రీవాణి,ఉన్నవ కళ్యాణి హేమలత, లతారావు కావేటి,ప్రియ,నాగలాపురం సాయిపద్మజ,రవళిలను గురుసత్కారం చేసారు. వీరి శిష్యబృందం చేసి నాట్యాలు సమ్మోహనంగా సాగాయి.జస్టిస్ బూర్గుల మధుసూదన్, దైవజ్ఞశర్మ, కే.ఎన్.రావు, ఎం.నాగేశ్ ముదిరాజ్, పి.సాయిబాబా,డా.వీరభోగవసంతరాయలు ప్రజాపతి, చంద్రశేఖర్, పండిట్ అంజుబాబు అతిథులుగా పాల్గొని కళాకారులను, నాట్యగురువులను అభినందించారు. యాంకర్ రమణాచారి(ఓయూ) ,సుధీర్ పాల్గొన్నారు.

## ఉస్మాన్‌గంజ్‌లోని శ్రీకనకదుర్గా ఆలయంలో బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్.వి.మహేందర్‌కుమార్




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌: ఉస్మాన్‌గంజ్ మెయిన్ రోడ్డులోగల శ్రీకనకదుర్గా దేవాలయంలో ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ వినయ్ కిశోర్,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయానికి బి.ఆర్.ఎస్. గోషామహల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ ఆర్.వి. మహేందర్‌కుమార్ విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ప్రత్యేకంగా ఆయనతోపాటు పార్టీ నేతలకు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నాయకులు జి. యాదగిరిఇ,నరేందర్ యాదవ్,సి.కె.రెడ్డి,గణేష్, నవీన్,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మల సమస్యలను పరిష్కరించండి

- విశ్వకర్మల అభ్యున్నతికి ప్రత్యేక పథకాలు అందించాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విశ్వకర్మ ప్రతినిధుల వినతి
- సిఎంకు వినతి పత్రం అందజేసిన కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బిసి కుల సంఘాల జెఎసి కుందారం గణేష్ చారి, బిసి కుల సంఘం నాయకులు, అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం,రాష్ట్ర కమిటి సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అత్యంత వెనుకబడ్డ విశ్వకర్మల సమస్యలను పరిష్కరించాలని కోరుతు వినతి పత్రం అందజేశారు. విశ్వకర్మ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నియమించి ప్రతి సంవత్సరం వేయి కోట్ల బడ్జెట్ కెటాయింపు చేసి ఖర్చు చేయాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వృత్తి దారులకు 5 వేల రూపాయల పెన్షన్ అందజేయాలని, ప్రమాద వశాత్తు చనిపోయిన , ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలన్నారు. విశ్వకర్మ చేతి వృత్తిదారులకు ఆధునిక యంత్రాల వినియోగంలో శిక్షణ, ఉపాధి కల్పన మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి రోజు ముఖ్యమంత్రి పాల్గొనాలని, ఆరోజును సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఉపల్ భగాయత్‌లో కెటాయించిన 5 ఎకరాల స్థలంలో 2 వందల కోట్లతో అన్ని వసతులతో కూడిన విశ్వ కర్మ భవనంను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలని ఈ సందర్భంగా వారు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు అనుమతించాలి

### లేదంటే కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం హెచ్చరించిన గుర్రం పవన్ కుమార్ గౌడ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : రాణిగంజ్ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రి బాయి పూలే విగ్రహాలను తొలగించేందుకు ప్రయత్నం చేసిన రాణిగంజ్ డిపో అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, విగ్రహాల ఏర్పాటుకు అనుమతించాలని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ నెల 12న రాణిగంజ్ డిపో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాల ఏర్పాటును స్థానిక అధికారులు అడ్డుకున్నారు.


T.G.S. R.T.C BC Employee's Welfare Association

సమస్యను ఉద్యోగులు పవన్ కుమార్ గౌడ్ దృష్టి కి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఉద్యోగ సంఘం జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహం, వెంకటయ్య ముందుగానే రాణిగంజ్ డిపో అధికారులకు సమాచారం ఇచ్చారని అన్నారు. దిమ్మలు నిర్మించి, విగ్రహాలు ఏర్పాటు చేసిన తరువాత వాటిని తొలగించాలని ప్రయత్నం చేయాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్ల తెలిపారు. మాహనీయుల విగ్రహాల ఏర్పాటునే అంగీకరించని అధికారులు.. బీసీ ఉద్యోగులపై ఎలాంటి అణిచివేతకు గురి చేస్తున్నారో అర్థమవుతుందని అన్నారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటును అడ్డుకుంటే బీసీ లను, బహుజనులను అవమానించిన్నట్లేనని భావిస్తామని అన్నారు. అధికారుల తీరుకు నిరసనగా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు ఈ నెల 15న చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతామని, ఇప్పటికైనా అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు. లేదంటే కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

# శక్తినగర్‌లో సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శక్తినగర్ కాలనీలో 42 లక్షల రూపాయల నిదులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు ఆదివారం కాలనీ వాసులతో కలిసి కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో శక్తినగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అబ్బనగోని అజయ్ యాదవ్, ప్రదాన కార్యదర్శి ఎండి ఖాదర్, ఉపాధ్యక్షులు వంగాల రామ్‌రెడ్డి, కోశాధికారి కొత్త కిష్టయ్య ముదిరాజ్, గౌరవాధ్యక్షులు కాసర్లవెంకట్‌రెడ్డి, బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి, హర్షవర్ధన్, మహేందర్‌రెడ్డి, గంజి కృష్ణ, సర్పల్లి రాజేష్, పాంపాటి సత్యనారాయణ, డి. శ్రీనివాస్‌రెడ్డి, నాయిని రామ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మద్ది యాదగిరిరెడ్డి, లక్ష్మయ్య, సుభాష్‌రెడ్డి, పొడిశెట్టి సత్యనారాయణ, శ్రీధర్, మస్తున్న శ్రీను, వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారావు, రాములు యాదవ్, ప్రభాకర్‌చారి, బాల బ్రహ్మచారి, సనత్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, జింకపల్లి రాంరెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఎండి జావిద్, మురళిగుప్తా, రుద్ర మనోహర్, ఎండి రైమత్, వెంకట్‌రెడ్డి,



రవీందర్‌రెడ్డి, లక్ష్మణరావు, భానుకిరణ్, రత్నాకర్‌రెడ్డి, రమేష్, విజయ్‌కుమార్, హనుమంతరావు, శ్రీనివాస్‌గౌడ్, రవిపాలిష్కర్, లిక్కి రాంరెడ్డి, జగదీష్, శంకర్‌గుప్తా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం : మాజీ డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేదలకు సేవచేయడం అభినందనీయమని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ లో శ్రీనివాస్ నగర్ పార్క్ లో సిటీ న్యూరో సెంటర్ మియాపూర్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపులో పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న సిటీ న్యూరో సెంటర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ న్యూరో సెంటర్ వైద్యులు డాక్టర్ సాయి దినేష్, చక్రధర్ రెడ్డి, ఆప్తో గుప్తా, ప్రజలు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నపై అగ్రవర్ణాల కుట్ర

- తీన్మార్ మల్లన్న పై దాడి చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- తీన్మార్ మల్లన్నకు రక్షణ కల్పించాలి
- మల్లన్నకు బిసిలం అండగా ఉంటాము
- తీన్మార్ మల్లన్న పై దాడిని ఖండించిన బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అగ్రవర్ణాలు, జాగృతి నాయకులు, ఎమ్మెల్సీ కవిత అనుచరులు కుట్ర పూరితంగా దాడి చేశారని బిసి జన చైతన్య వేదిక జాతీయ అద్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. మల్లన్నపై దాడిని అజయ్ కుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. మల్లన్నకు బిసి సమాజం అండగా నిలబడుతుందని ఆయన పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన వారిని ప్రభుత్వం వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మల్లన్నకు ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్రంలో బిసి నాయకులపై దాడులు చేస్తే అగ్రవర్ణ పార్టీలు రాబోయే రోజుల్లో కనుమరుగైపోతాయని అజయ్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## కాలనీలలో ఎప్పటికపుడు చెత్తకుప్పలను తొలగించాలి

- వీధులను పరిశుభ్రంగా ఉంచాలి
- బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆదివారం కాలనీలోపర్యటించారు. ఈ సందర్బంగా కాలనీ వాసులు కాలనీలో కొంత మేర చెత్త కుప్పలు పేరుకుపోయాయని వాటిని తొలగించాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ సంబంధిత విభాగం సిబ్బందితో కాలనీలో పేరుకుపోయిన చెత్తకుప్పలను తొలగింప జేశారు. కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కార్పోరేటర్ ఆద్వర్యంలో పారిశుద్య కార్మికులకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పురుషోత్తమ్‌రెడ్డి, పోచమ్మ దేవి ఆలయ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి ధన్‌రాజ్, వాకర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ లక్ష్మారెడ్డి, రవికిరణ్‌రెడ్డి, కాశిరెడ్డి, హరగోపాల్, మహిపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, బీమ్‌రావు, సత్యనారాయణ, రామచంద్రమూర్తి, బిక్షపతి, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం వార్షిక విస్తృత స్థాయి సమావేశం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట రోడ్డులోని అభయాంజనేయ దేవాలయంలో ఆదివారం సాయంత్రం నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వార్షిక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కామాక్షి విద్యా పథకం 2025 సంవత్సరానికి గాను ఉపకార వేతనాల దరఖాస్తుల పరిశీలన, ఆర్థిక వనరుల పంపిణీ సహా పలు అంశాలపై చర్చించారు. అనంతరం అమెరికాకు చెందిన ప్రముఖ బాల కర్నాటక సంగీత నిపుణుడు అమోఘ సంకల్ప గాత్ర కచేరి నిర్వహించగా ఆయన సోదరుడు, అమెరికాకు చెందిన మయూక్ కార్తికేయ మృదంగ సహకారం, ఓరుగంటి రాజగోపాల్ వయోలిన్ సహకారం అందించారు. వారు నిర్వహించిన కర్ణాటక గాత్ర కచేరి ఆహుతులను ఆద్యంతం ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో జి ఆర్ కె మూర్తి, పార్వతి నరసింహారావు, సుధాకర్, వివేక్, శ్రీనివాస్, కరుణాకర్, రామారావు, భువనేశ్వరి కళ్యాణి, దుర్గ భవాని, కుమారి, ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గజ్జల పాపమ్మ దేవాలయం నూతన కమిటీ

## చైర్మన్‌గా నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక




చార్మినార్, మేజర్ న్యూస్: ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని చిన్న బజార్ కబూతర్ ఖానా గజ్జల పాపమ్మ దేవాలయం నూతన కమిటీ నీ ఆది వారం ఎన్నుకున్నారు. కార్పొరేటర్ సున్నం రాజమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ గా నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా పురాణపుల్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన పాతబస్తీలో బోనాల పండుగను అత్యంత ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. నూతన చైర్మన్గా నియమితులైన నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆనవాయితీ ప్రకారం చిన్న బజారులో ఈనెల 19 వ తేదీ శనివారం రోజు నిర్వహిస్తామని ఆయన తెలిపారు . పూర్వ చైర్మన్ ల తో పాటు కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. చిన్న బజార్ కబుతర్ ఖానాలో నిర్వహించే బోనాల ఉత్సవాలకు ఎంతో ప్రత్యేకత ఉందని అన్ని వర్గాల ప్రజలు ఇందులో పాల్గొని ఎంతో ఉత్సాహాన్ని నింపుతారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు అభిషేక్ రాజ్ సెక్సేనా. కృష్ణ యాదవ్. బాక్సర్ రాజులతో పాటు ఆలయ సభ్యులు పుప్పాల నర్సింగ్ రావు. ఎతి రాజులు. సునీల్ . పవన్ జోషి. కపిల్ విట్టల్ రెడ్డి . సాయి కుమార్. సుదర్శన్ రాజు నక్క రాజు యాదవ్ బాబీచాచా. తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధి లో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం : .ప్రదీప్ కుమార్ రెడ్డి

అల్లాపూర్, మేజర్ న్యూస్:కాలనీ సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికై పాటు పడాలని .. అభివృద్ధి లో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు (%ూా.జ్యూ%) డి.వి. ప్రదీప్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం వెంగళ రావు నగర్ %ూా% టైప్ పార్క్ వద్ద నూతనం గా ఏర్పాటైన వెంగళ రావు నగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై అసోసియేషన్ సభ్యులతో ఎన్నుకోబడ్డ అసోసియేషన్ చైర్మన్ మరియు చీఫ్ అడ్వైజర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి తో కలసి నూతనం గా రిజిష్టర్ అయిన అసోసియేషన్ రిజిస్టర్డ్ పత్రాన్ని ఆవిష్కరించారు .సభ్యులందరికీ శాలువాలు కప్పి అభినందించారు.కాలనీ ప్రజలందరికీ అందుబాటులో ఉండి కాలనీ సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ సభ్యులతో కలసి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చైర్మెన్ మరియు చీఫ్ అడ్వైజర్ డాక్టర్ రవి శేఖర్ రెడ్డి అన్నారు.అధ్యక్షునిగా రిటైర్డ్ సూపరిండెంట్ ఆఫ్ జైల్స్ %వీ%.రంగారావు వైస్ ప్రెసిడెంట్ గా ప్రొఫెసర్ డాక్టర్ %ు%.వరహాల రెడ్డి జనరల్ సెక్రటరీ గా



రిటైర్డ్ సెక్షన్ ఆఫీసర్ %+% . సారంగారావు జాయింట్ సెక్రటరీ గా %చీ%. జయచంద్ర వాసు ట్రెజరర్ గా హై కోర్ట్ న్యాయవాది %అ%. లక్ష్మీకాంత రావు ఎక్జ్యూటివ్ మెంబర్స్ గా ప్రదీప్ కుమార్,రామయ్య, కుటుంబరావు, నాగరాజు తదితరులు ఎన్నుకోబడ్డారు. కార్యక్రమములో %=.ఎ.జ% రిటైర్డ్ రీజనల్ డైరెక్టర్, వెంగళ రావు నగర్ కాలనీ సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు బాలకృష్ణ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

### పునర్నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష




**హైదరాబాద్, మేజర్‌న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ .సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ తనిఖీ చేసి పునర్నిర్మాణ పనులను సమీక్షించారు. ఈ తనిఖీ లో సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరేష్ కుమార్ జైలుర్తో పాటు పలువురు సీనియర్ అధికారులు జీఎం వెంట ఉన్నారు. జీఎం రెండు వైపులా ప్లాట్‌ఫారమ్ నెం.1, ప్లాట్‌ఫారమ్ నెం.10 వైపు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రత్యేకించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులు, స్టేషన్ బుకింగ్ కౌంటర్లు, పార్కింగ్, సర్క్యులేటింగ్ ఏరియాల్లో చేపడుతున్న అభివృద్ధి చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు పునర్నిర్మాణ ప్రణాళికలు, పురోగతిపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జీఎంకి వివరాలు అందించారు. ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్న విషయాన్ని, భద్రతా పటిష్టతపై చేపడుతున్న చర్యలను కూడా అధికారులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా జీఎం శ్రీవాస్తవ మాట్లాడుతూ "పునర్నిర్మాణ పనుల నేపథ్యంలో భారీ మౌలిక వసతుల మార్పులు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ నిర్వహణ, భద్రతను మరింత బలోపేతం, అలాగే సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని అధికారులను ఆదేశించారు.

## పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీని కలిసిన కూకట్ పల్లి కాపు సంఘం సభ్యులు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి కాపు సంఘం నూతన కార్యవర్గం పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ లను మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్ పల్లి కాపు సంఘం అధ్యక్షులు భగవాన్, గౌరవ అధ్యక్షులు బచ్చు రాజా, ఉపాధ్యక్షులు బచ్చు మల్లి, వెంకట సుభాష్, మురళి, సెక్రెటరీ నరేన్, ట్రెజరీ కొత్తపల్లి సుబ్బారావు, సంఘం కార్యవర్గ సభ్యులు గంధం రామారావు, ఈశ్వర్, బాలాజీ,చైతన్య నాయుడు, సుబ్బు, సత్తిబాబు, సందీప్, హరి తదితరులు పాల్గొనడం జరిగింది. నూతనంగా ఏర్పాటైన కార్యవర్గ సంఘానికి పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, బండి రమేష్ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో గంగా అభివృద్ధికి తగిన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## పోచమ్మ ఆలయానికి వెండి శఠగోపం బహుకరణ



కాప్రా (జవ హర్ నగర్), మేజర్‌న్యూస్: కాప్ర మండలం డివిజన్ 1లోని పోచమ్మ సహిత రేణుక ఎల్లమ్మ ఆలయానికి పలువురు విరాళం అందించారు. కాప్రాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి దుబ్బాక కాళిదాస్ గౌడ్, కనకలక్ష్మి దంపతులు ఆదివారం అమ్మవారి ఆలయానికి వెండి శఠగోపంను ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఆలయానికి శఠగోపం అందించిన దుబ్బాక కాళిదాస్ గౌడ్, కనకలక్ష్మి దంపతులకు ఆలయ కమిటి, పూజారి మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు మండల రవిందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం ఉమా మహేశ్వర్ గౌడ్, కొప్పుల కుమార్, మండల నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ సినీ నటుడు, మాజీ శాసనసభ్యుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. కోటతో తనకున్న సన్నిహిత సంబంధాలను గుర్తుచేసిన దత్తాత్రేయ ఆయన ప్రజాసేవ, జాతీయ భావాల పట్ల నిబద్ధతను కొనియాడారు.కోట శ్రీనివాసరావు 1978లో "ప్రాణం ఖరీదు" చిత్రంతో సినీరంగ ప్రవేశం చేసి 750కి పైగా సినిమాలలో నటించారనీ అలాంటి గొప్ప నటుడు మన మధ్యన లేకపోవడం అత్యంత బాధాకరం అని అన్నారు. వారి మృతి సినీ రంగానికే కాకుండా దేశభక్తి ప్రేరేపిత సంస్థలకు తీరని లోటు అని వ్యాఖ్యానించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను గవర్నర్ పరామర్శించారు.

## ఏం.అర్.పి.ఎస్ జెండా దిమ్మ కూల్చిన ఘటనపై ఖైరతాబాద్‌లో మాదిగల నిరసన

### మేయర్ గద్వాల విజయలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్ ఎం. బి .టి నగర్‌లో ఎం.అర్.పి.ఎస్ మాదిగ దండోరా జెండా దిమ్మను కూల్చివేసి, మాదిగలపై దూషణలకు పాల్పడ్డారనే ఆరోపణలపై మాదిగ సమాజం తీవ్రంగా స్పందించింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఖైరతాబాద్ డివిజన్ రైల్వే గేట్ సమీపంలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమానికి ఏం.అర్.పి.ఎస్, ఎం.ఎస్.పి ఖైరతాబాద్ డివిజన్ అధ్యక్షుడు బోలిగద్ద కుమార్ మాదిగ ఆధ్వర్యం వహించగా, ముఖ్య అతిథులుగా హైదరాబాద్ జిల్లా ఎం.ఎస్.పి అధ్యక్షుడు టీ.వి. నరసింహారావు మాదిగ, ఖైరతాబాద్ నియోజకవర్గ ఎం.ఎస్.పి ఇంచార్జ్ కొండ్రపల్లి శివకుమార్ మాదిగ, కో-ఇంచార్జ్ కందె రామ్ కుమార్ మాదిగ పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ మహాగణపతి సప్త మాత సహిత దుర్గమ్మ ఆలయంలో ఘనంగా బోనాల జాతర



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మహాగణపతి సప్త మాత సహిత దుర్గమ్మ ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు వారు ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ బోనాల జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిన్నంగి వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు ఈ శీను, ఉప్పరి కృష్ణ, ఆకుల ప్రేమ్ కుమార్, విష్ణు యాదవ్, కుమ్మరి పోచయ్య, కుమ్మరి వీరేష్, నర్సింగ్ గౌడ్, పిట్ల వెంకటేష్, కుమ్మరి శీను, శ్రీశైలం, బండారి ప్రకాష్, కుమ్మరి రాజు, లింగం గౌడ్, మరియు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం దుండిగల్ లోని దాన యాదయ్య ఫంక్షన్ హాల్ లో దుండిగల్ మాజీ సర్పంచ్ సదానందం కుమారుడు ఏలూరి సాయికుమార్ కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ జక్కుల శ్రీనివాస్, యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, యువ నాయకులు విష్ణు యాదవ్, నాయకులు ఈ శ్రీనివాస్, మల్లేష్, బిక్షపతి, రవి వర్మ, సోను, యువకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లాల్ దర్వాజా బోనాలకి "రంగం" వంశీయుల ఘటం

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : లాల్ దర్వాజా బోనాలు అంటే.. నేటి తెలంగాణే కాదు.. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. దేశవ్యాప్తంగా ప్రాచుర్యత..అత్యంత ప్రాధాన్యత ఉన్న బోనాలు.. పాతబస్తీ సింహవాహిణి బోనాలకు ఎంతో చారిత్రాత్మక చరిత్ర ఉన్న ఈ బోనాలకు ముందు అమ్మవారి ఘటానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. తొలి ఘటంగా అమ్మవారి కి పూజలు నిర్వహించాకే బోనాల ఉత్సవాలు అరంభ మవుతాయి. ఈ ఘటంలో అమ్మవారి రూపు అలంకరణతో కూడిన ఘటం అత్యంత కీలకం. లాల్ దర్వాజా సింహవాహిణి కోసం రంగం వంశానికి చెందిన వారు గత కొన్ని దశబ్దాలుగా అమ్మవారి ఘటాన్ని రూపొందిస్తున్నారు. ఈ వంశానికి చెందిన అమర్ నాథ్ గౌడ్, రందీర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ ఆదివారం అమ్మవారి ఘటాన్ని అలంకరించి షాలిబండ లోని కాశీ విశ్వనాథ్ ఆలయం నుంచి లాల్ దర్వాజా కు తీసుకవచ్చారు. అనంతరం సోమవారం ఈ ఘటాన్ని తిరిగి తీసుకెళ్తారు. ఈ సందర్భంగా అమర్నాథ్ గౌడ్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఈ ఘటాన్ని రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఘటాన్ని అలంకరిస్తామని ఆనందం వ్యక్తం చేశారు. ఇది మా పూర్వ జన్మ సుకృతం గా మా కుటుంబం భావిస్తుంది అని తెలిపారు,బోనాలు మొదలై ముగియగానే మళ్ళీ అమ్మవారి బోనాలు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూస్తుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో చంద్రశేఖర్ గౌడ్, కృతవీర్ గౌడ్, మురలీ గౌడ్ పాల్గొన్నారు.



# రాంపల్లి లో బోనాల పండుగలో భరత్ నగర్ కాలనీ వాసుల బోనాలు జాతర



కాప్రా మేజర్ న్యూస్: ఆషాడ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని ఆదివారం రాంపల్లి ఆర్ఎల్ నగర్ అమ్మవారి దేవాలయంలో భరత్ నగర్లో బోనాలు ఉత్సవాలను కాలనీవాసులు అంగారంగా వైభోగంగా నిర్వహించారు. సందర్భంగా కాలనీవాసులు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గణస్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పావని రెడ్డీ, కవిత రేడ్డి, అనుపమ రేడ్డి, నాగమణి యాదవ్ స్వప్నగౌడ్, సౌందర్య, పావని యాదవ్, పలువురు పాల్గొన్నారు.

# నటుడు కోట శ్రీనివాసరావు మృతిపై విశ్వహిందూ పరిషత్ సంతాపం

### ఏహిందుత్వ స్ఫూర్తికి చిరస్మరణీయంగా నిలిచిన కోట సేవలు అని నివాళులు అర్పించిన విశ్వహిందూ పరిషత్ నేతలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ సినీ నటుడు, హిందుత్వవాది, బీజేపీ మాజీ ఎమ్మెల్యే కోట శ్రీనివాసరావు మృతి పట్ల విశ్వహిందూ పరిషత్ ప్రగాఢ సంతాపాన్ని తెలిపింది. అయోధ్య రామమందిర భూమిపూజ సమయంలో ఆయనకు అక్షింతలు అందజేసిన సందర్భంగా కోట చేసిన ఆత్మీయ స్వాగతాన్ని, హిందూ ధర్మంపై చూపిన అపార భక్తిని విహెచ్పీ నేతలు గుర్తు చేసుకున్నారు.ఆ సందర్భంలో కోట శ్రీనివాసరావు రామాయణం, మహాభారతంలోని శ్లోకాలను పాడుతూ వాటి అర్థాన్ని వివరించారని, హిందూ ధర్మం ప్రపంచానికి శాంతి సందేశం నింపుతుందని స్పష్టంగా చెప్పారు. "హిందుత్వం కోసమే జీవించండి, అదే మిమ్మల్ని కాపాడుతుంది," అంటూ యువతకు మోటివేషన్ ఇచ్చిన విధానాన్ని నేతలు గుర్తు చేసుకున్నారు.విలక్షణమైన నటనతో పాటు రాజకీయ జీవితంలోనూ సేవలందించిన కోట , పద్మశ్రీ అవార్డుతో పాటు ఎన్నో నంది అవార్డులు అందుకున్నారని విహెచ్పీ పేర్కొంది. ఆయన మృతి భారతీయ సినిమా రంగానికే కాకుండా హిందూ ధార్మిక ఉద్యమానికి కూడా తీరని లోటుగా పేర్కొంది. కోట శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ధైర్యం కలగాలని విశ్వహిందూ పరిషత్ ప్రార్థిస్తున్నట్లు ఓ ప్రకటన లో తెలిపింది.



సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా అమ్మ వారినీ ఖైరతాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారికేల నరేష్ కుమార్ తన అనుయాయుల తో కలిసి దర్శించుకుని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
**సోమాజిగూడ,/మేజర్ న్యూస్:**



# రాజభవన్‌లో హర్యానా గవర్నర్ దత్తాత్రేయను కలిసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు

### 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకాన్ని గవర్నర్ బహుకరణ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రామచంద్ర రావు శనివారం హైదరాబాద్ రాజభవన్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ దత్తాత్రేయ శ్రీ రామచంద్ర రావు కు శుభాకాంక్షలు తెలియజేశారు. గవర్నర్ తాను రచించిన ఆత్మకథ "ప్రజల కథే నా ఆత్మకథ" పుస్తకాన్ని రామచంద్ర రావుకు బహుకరించారు. ఇద్దరూ అనేక సామాజిక, రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# నేడు పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయానికి మంత్రి కొండా సురేఖ పర్యటన

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 13)ః నేడు కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పర్యటించనున్నట్లు పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య తెలిపారు. ఆదివారం పాంబండ ఆలయ ప్రాంగణంలో విలేకరులతో వారు మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసేందుకు మంత్రి కొండ సురేఖ విచ్చేయునున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి భక్తులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి ఆనందం, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య, తమ్మలి రామచంద్రయ్య, భరత్ కుమార్ రెడ్డి, నాయకులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, రవీందర్, జోగు వెంకటయ్య గౌడ్, దామోదర్ రెడ్డి, బాల్ రెడ్డి, నరసింహులు, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, ప్రభాకర్, రఘు, నరసింహులు, అమృతయ, లాలయ్య, మొగులయ్య, బాలకృష్ణ, బక్కని శ్రీనివాస్, వెంకట్, విష్ణు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలి

### మందకృష్ణ సభను విజయవంతం చేద్దాం

పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 13)ః ఈనెల 15న వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే మందకృష్ణ సభకు భారీగా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు ఏసు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని మేడిపల్లి కలాన్ గ్రామంలో మండల ఇన్చార్జి చిట్టిగడ్డ కృష్ణ మాదిగ తో కలిసి వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. వికలాంగులకు 4000 నుంచి 6000, వితంతువులకు 2000 నుంచి 4000 పింఛనువెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున రాస్తారోకోలు ధర్నాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల15వ, తేదీన వికారాబాద్ జిల్లాకు వస్తున్న మందకృష్ణ మాదిగ సభకు పెద్ద ఎత్తున పింఛన్ దారులు భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నర్సింహా శేఖర్ దిలీప్ సుధాకర్ శ్రవణ్ రామకృష్ణ మరియు మేడిపల్లి కాలాన్ గ్రామ అధ్యక్షుడు శశిధర్ విహెచ్పిఎస్ అధ్యక్షుడు సానువల్లిభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్లు

పరిగి మేజర్ న్యూస్ (జులై 13)ః పరిగి పట్టణంలోని ఆదివారం జరిగిన మైసమ్మ బోనాల ఉత్సవాల్లో భాగంగా మాసమ్మ దేవాలయంలో మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్లు కుడుముల యాదయ్య, గణేమోని శ్రీనివాస్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు.